
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



Postal License No. VSP / 96/ 2021 - 23
VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 229 విశాఖపట్నం, 24 జూన్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే



దేవుడి దయతో శుక్రవారం మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. జగనన్న సురక్షా కార్యక్రమంలో నేరుగా ప్రజల వద్దకు వెళ్తారు. నోరు తెరిచి అడగలేని, పొరపాటున ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా మిగిలిపోయి ఉంటే ఆ అర్హులకు కూడా మంచి చేసే కార్యక్రమే జగనన్నా సురక్షా కార్యక్రమం. జగనన్ను చెబుదాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న సురక్షాను చేపట్టాం. అర్హులైన ఉండి ఏ ఒక్కరూ కూడా పలానా సేవలు కాని, పలానా లబ్ధి కాని అందలేదు అని చెప్పే అవకాశం ఉండకూడదు. జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తించి పథకాలే కాదు వారికి కావల్సిన డాక్యుమెంటేషన్లుకూడా ఇస్తారు. ఏ గ్రామాన్ని తీసుకున్నా, ఏ వార్డును తీసుకున్నా, ఏ పట్టణాన్ని తీసుకున్నా.. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి. లంచాలు ఇచ్చుకుంటూ, వివక్షకు గురవుతూ ప్రజలు ఇబ్బంది పడేవారు. ఏ పనికోసం వెళ్లినా మీరు ఏ పార్టీకి చెందిన వారు అని అడిగేవారు. నాలుగేళ్లలో పరిస్థితిని పూర్తిగా మార్చాం. పెన్షన్ కావాలన్నా.. రేషన్ కావాలన్నా నేరుగా ఇంటికే తీసుకువచ్చే గొప్ప వాలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చాం గ్రామ, వార్డు

(మిగతా 2లో)

## శ్రీవాణి ట్రస్ట్ నిధుల లెక్కలు ..



తిరుమల శ్రీవాణి ట్రస్టు పైన రాజకీయంగా ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు...జనసేనాని పవన్ ఆరోపణలు చేసారు. దీని పైన టీటీడీ స్పందించింది. విమర్శలకు సమాధానంగా ఇప్పుడు లెక్కాపత్రంతో ముందుకొచ్చారు టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి. శ్రీవారి ట్రస్ట్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేశారు. శ్రీవాణి ట్రస్టుకు విరాళాలు, నిధుల సేకరణ, కార్యక్రమాలకు సంబంధించి.. పూర్తి పారదర్శకతతో ఉన్నామని వెల్లడించారు.

**శ్వేతపత్రం విడుదల:** శ్రీవాణి ట్రస్టు పై వస్తున్న ఆరోపణలను టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ఖండించారు. ట్రస్ట్ ద్వారా వచ్చిన మొత్తం రూ.861కోట్లుగా వెల్లడించారు. రూ.602 కోట్లు వేర్వురు బ్యాంకుల్లో డిపాజిట్ చేశామని తెలిపారు. మూడున్నరేళ్లలో బ్యాంకుల ద్వారా వడ్డీ రూపంలో రూ. 36 కోట్లు వచ్చిందని చెప్పారు. ఆలయాల నిర్మాణం, పాత ఆలయాల పునరుద్ధరణ, దీపదూప, గోసంరక్షణ, హిందూ ధర్మ ప్రచారం కోసం రూ. 120 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు ట్రస్ట్ ద్వారా ఏపీ సహా పలు రాష్ట్రాల్లో టీటీడీ తరపున అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పుకొచ్చారు. ఇచ్చిన విరాళాలకు సరైన రసీదులు ఇస్తున్నామని వివరించారు. ట్రస్ట్ నిధులను ఎవరూ దారి మళ్లించడం లేదని, విపక్ష నేతలు అనుటున్నట్టు ట్రస్ట్ నిధులను దారి మళ్లిస్తే స్వామివారే

(మిగతా 2లో)

## విశాఖలో ఎకరం అమ్మితే తెలంగాణలో 150 ఎకరాలొస్తాయ్-కేసీఆర్ కు అమర్నాథ్ కౌంటర్



తెలంగాణ అభివృద్ధితో ఏపీని పోలుస్తూ అక్కడి సీఎం కేసీఆర్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో వంద ఎకరాలు కొనొచ్చంటూ వెటకారపు వ్యాఖ్యలు చేశారు. ఏపీతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెడుతోందని, అందుకే భూముల ధరలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. దీనిపై ఏపీలో అధికార పార్టీ నేతల నుంచి కౌంటర్లు మొదలయ్యాయి.

ఇదే క్రమంలో ఇవాళ కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించారు. ఏపీలో భూముల ధరలపై తెలంగాణ సీఎం కేసీఆర్ ఎందుకు మాట్లాడారో తెలియదన్నారు. అయితే విశాఖపట్నంలో కూడా ఎకరం అమ్మితే తెలంగాణలో 150 ఎకరాలు కొనొచ్చని అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనూ రాజధాని హైదరాబాద్ కాకుండా బయటికి వెళితే ధర ఎక్కడుందని మంత్రి ప్రశ్నించారు. తద్వారా హైదరాబాద్ తో పోల్చుకోవాలంటే వైజాగ్ ఉందని గుర్తుచేశారు.

మరోవైపు చంద్రబాబు, పవన్ పైనా మంత్రి అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. ఓ వైపు రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే.. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. కంపెనీలు

(మిగతా 2లో)

## పాన్-ఆధార్ లింక్ గడువు పొడిగించే అవకాశం ఉందా?



ప్రతి ఒక్కరూ తమ పాన్ ను ఆధార్ తో లింక్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు గడువు పొడిగిస్తూ వస్తోంది. ఈ నెల 30 వరకు గడువు ఉంది. దీని తర్వాత మరో విడత గడువు పొడిగిస్తారా? అంటే సందేహమే. కానీ, ఎక్కువ మంది గడువు పొడిగించొచ్చన్న అంచనాలతో ఉన్నారు. ఒకవేళ పొడిగించకపోతే ఏంటి? పొడిగించినా ఇప్పుడున్న రూ.1,000 జరిమానాను రెట్టింపు చేస్తే పరిస్థితి ఏంటి? ఇవన్నీ ఆలోచించి నిర్ణయించుకోవాలి.

సాధారణంగా అన్ని రకాల పెట్టుబడులకు పాన్ అవసరం. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, ప్రాపర్టీ లావాదేవీలు, బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్లు ఇలా ఎన్నో

(మిగతా 2లో)

## జగనన్న సురక్ష కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం స్థానిక 90 వార్డులో విశాఖ పశ్చిమ నియోజవర్గ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించవలసిందిగా కోరుతున్న 90 వార్డు అధ్యక్షులు చుక్కా ప్రసాద్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గేదెల మురళి కృష్ణ, కన్వీనర్లు మరియు గృహ సారధులు, మరి వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారత్‌లో మైనారిటీల భద్రతపై మోదీకి అమెరికన్ జర్నలిస్ట్ ప్రశ్న



నరేంద్రమోదీ తొలిసారిగా అమెరికా స్టేట్ విజిట్‌లో పాల్గొంటున్నారు. నరేంద్ర మోదీ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడం గొప్ప విషయమని బైడెన్ అధికార యంత్రాంగంలో సీనియర్ అధికారి జాన్ కిర్బీ అన్నారు.

"ప్రధానమంత్రి మోదీ తన పర్యటన చివర్లో ప్రెస్‌మీట్‌లో పాల్గొనడానికి అంగీకరించినందుకు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఇది చాలా కీలకమని మేం భావిస్తున్నాం. ఆయన కూడా దీనికి ప్రాముఖ్యమివ్వడం మాకు సంతోషాన్నిచ్చింది" అని కిర్బీ అన్నారు.

వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక విలేఖరి సబ్రీనా సిద్ధికీ మోదీకి ఒక ప్రశ్న వేశారు.

"భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. కానీ, మీ దేశంలో మతపరమైన మైనారిటీల హక్కులకు భంగం కలుగుతోందని, విమర్శకుల నోళ్లు మూసే ప్రయత్నాలు జరుగుతున్నాయని మానవహక్కుల సంఘాలు అంటున్నాయి. మీ దేశంలో ముస్లింలతో సహా ఇతర వర్గాల హక్కులను మెరుగుపరచడానికి, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి మీరు, మీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి" అని సిద్ధిఖీ అడిగారు.

దీనికి సమాధానంగా, "ఎవరో అంటున్నారని మీరు అనడం నాకు ఆశ్చర్యంగా ఉంది. భారతదేశం నిజమైన ప్రజాస్వామ్య దేశం. భారత్, అమెరికా రెండింటి డీఎన్ఏలో ప్రజాస్వామ్యం ఉందని అధ్యక్షుడు బైడెన్ కూడా

(మిగతా 2లో)

## విశాఖలో ఘోర రోడ్డుప్రమాదం

### బొలేరో, లారీ ఢీ : ఇద్దరు బిహారీల మృతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని బొలేరో వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు బిహారీ యువకులు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని షీలానగర్ ప్రాంతంలో ఉన్న స్పీడ్ వైస్ లాజిస్టిక్స్ సంస్థలో బిహారీ యువకులు పనిచేస్తున్నారు. వారిలో కొందరు అచ్యుతాపురంలోని అభిజిత్ ఫైర్ ఎలాసిస్ కార్పొరేషన్ లోడింగ్ రిపేర్ చేసేందుకు గురువారం రాత్రి 11. గంటల ప్రాంతంలో వెళ్లారు. తిరిగి విశాఖ వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న బొలేరో -వాహం అతివేగంగా ఒక వాణిని ఢీకొంది. దీంతో 20)సాంగ్ వార్ (30) అనే యువ కులు అక్కడికక్కడే మృతి చెందారు. మహమ్మద్ రాజు ఖాన్ అనే వారికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా. స్థలానికి చేరుకున్న దువ్వాడ పోలీసులు క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు. మృతదేహాల్ని పోస్ట్ మార్టం

(మిగతా 2లో)

## విశాఖలో ఫేక్ ఐడీలు!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కోర్టుకు సమర్పించేందుకు మీకు తక్షణమే ష్యూరిటీ పత్రాలు కావాలా, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు నకిలీవి. కావాలా.. అయితే విశాఖలోని తాడివీధిలో ఉంటున్న లక్ష్మి (45)ని ఆశ్రయిస్తే చాలు చిటికెలో అన్నీ లభ్యమవుతాయి. ఏడేళ్లుగా ఏపీ వ్యాప్తంగా నకిలీ ష్యూరిటీ పత్రాలు సృష్టిస్తున్న ఓ ముఠాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించి లక్ష్మితో పాటు వీర్రాజు, మూర్తి అనే వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇక్కడి కేజీహెచ్ సమీపంలో ఉంటున్న ఈ ముఠా సభ్యులు నిత్యం కోర్టుల సముదాయం చుట్టూ తిరుగుతారు. పోలీస్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి సహచరులు, బంధువుల్ని ఆశ్రయిస్తారు. కోర్టుకు సమర్పించాల్సిన పత్రాల్లో ఏమైనా - కావాలంటే ఇచ్చేస్తారు. అందుకు ఒక్కో నకిలీ ష్యూరిటీకి కనీసం రూ. 8వేల వరకు వసూలు చేస్తారు. అందులో పత్రాలకు సహకరించేవారికి కేవలం రూ.1000 అందజేసి మిగతా సొమ్మును. లక్ష్మి తీసుకుంటుందని పోలీసులు తెలిపారు. వాస్తవానికి ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని, ఆయన అచూరీ కోసం చూస్తున్నా. మన్నారు. బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే వారిని టార్గెట్ చేసుకుని లక్ష్మి ముఠా సభ్యులు ఇలా చేస్తున్నారని గుర్తించారు. వాస్తవానికి ఇలాంటి ముఠా సభ్యులే 11 మందిని విశాఖ ఎమ్మార్పేట పోలీసులు 2019లో ' అరెస్టు చేశారు. ఒకరి గుర్తింపు కార్డు లపై మరొకరి ఫొటోలు పెట్టేయడం, ఫోర్జర్ డాక్యుమెంట్లు సృష్టించడమే మీరి పనిగా పోలీసులు తేల్చారు. గురువారం రాత్రి పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు లక్ష్మి, వీర్రాజు, మూర్తిలను అదుపులోకి తీసుకుని, కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం విశాఖ ఎమ్మార్పేట పోలీసులకు అప్పగించామని, మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామని సీటీఎఫ్ సిబ్బంది తెలిపారు.

## స్పందనకు 170 ఫిర్యాదులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరులోని ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 170 ఫిర్యాదులు అందాయి. ఐటీడీఏ పీవో వీ. అభిషేక్, జేసీ జే. శివ శ్రీనివాసుతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. తాగునీటి, రహదారి సమస్యలపై అధికంగా ఫిర్యాదులు అందాయి. స్పందనలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## చిరుధాన్యాల సాగుతో పుష్కలమైన ఆర్థిక ప్రయోజనాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు బంగారు భవిష్యత్తు ఉందని, పుష్కలమైన ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని సీఏసీపీ (వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధర ల కమిషనన్) ఛైర్మన్ ప్రొ. విజయ్ పాల్ శర్మ అన్నారు. వాటిని పండించే రైతులకు అన్ని విధాలుగా సహకరించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. 2024-25 మార్కెటింగ్ సీజన్ రబీ పంటల ధరల విధాన రూపకల్పనలో భాగంగా విశాఖపట్టణం వేదికగా స్థానికది పార్కు హెరీటల్లో వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల కమిషన్ దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు శుక్రవారం జరిగింది. సీఏసీపీ ఛైర్మన్, సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్, కమిషన ర్లతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి వ్యవసాయ కమిషన్ల ప్ర తినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు సదస్సులో భాగస్వామ్య మయ్యారు.

సదస్సులో భాగంగా ముందుగా సీఏసీపీ విధి విధానాలు, నివేదిక రూపకల్పన, ధరల విధానం, వ్యవసాయ రంగ అనుకూల, ప్రతికూల పరిస్థితుల గురించి కమిషన్ ఛైర్మన్, ఇతర స భ్యులు వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితులను బేరీజు వేసుకొని, ఆయా రాష్ట్రాల ప్రయోజనాలను, ప్రతినిధులు డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని ధరలను నిర్ణయించేందుకు కేంద్రానికి సిఫార్సులు చేస్తామని సీఏసీపీ ఛైర్మన్ ప్రొ. విజయ్ పాల్ శర్మ పేర్కొన్నారు. రైతులు, రైతు సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని, స్థానిక మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నివేదిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. అయితే సాధారణ పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లేలా ఆయా రాష్ట్ర ప్ర భుత్వాలు తీవ్ర కృషి చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధానంగా మిల్లెట్లు పండించే రైతుల కు అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న పంటకు అనుగుణంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, నిల్వ సామర్థ్యాలను పెంచుకోవాలని

(మిగతా 2లో)

# జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 'జగనన్న సురక్ష' రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ , నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ జగనన్న సురక్ష కార్యక్రమం అమలు పై ఎమ్మార్వోలు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీఇంటికీ సంక్షేమ పథకాలను అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీనిలో భాగంగా జిల్లాలో నేటినుంచీ జులై 23 వరకే జరిగే ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటారని, ఎవరైనా అర్హులు సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోయి ఉంటే, వారికి కూడా పథకాలను వర్తింపజేస్తారని తెలిపారు. జగనన్నకు చెబుదాంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సురక్ష కార్యక్రమంలో వారి సమస్యలను, మండల, పురపాలక స్థాయిల్లోని అధికారిక బృందాలు పరిష్కరిస్తాయన్నారు. ఈ బృందాలు జిల్లాలోని అందరి ఆవాసాలకు వెళ్లి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ స్థాయిలో అందుతున్నాయో వివరించడమే కాకుండా, నాలుగేళ్లలో రాష్ట్రంలో వచ్చిన మార్పులు, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, లబ్ధిదారులకు అందించిన ప్రయోజనాలను తెలియజేస్తారని చెప్పారు.

**జులై 1 నుంచి ప్రత్యేక క్యాంపులు**

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జులై 1 నుంచి నెల రోజులపాటు గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులలో 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాలను అక్కడికక్కడే జారీ చేస్తారు. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ నెల 24 నుంచి వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వీటిపై అవగాహన కల్పిస్తారు. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్త రేషన్కార్డు లేదా రేషన్కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్కను ఏర్పాటు చేస్తారు. మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి మాత్రం నిర్ణీత చార్జీలను చెల్లించాల్సి ఉంటుంది.

సర్వీసు చార్జీలు లేకుండా అందించే సేవలు

1) ఆదాయ ధ్రువీకరణ పత్రం, 2) డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, 3) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు),4) మరణ ధ్రువీకరణ పత్రం, 5) మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, 6) కొత్త రేషన్కార్డు లేదా రేషన్కార్డు విభజన, 7) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, 8) ఆధార్కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, 9) కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), 10) వివాహ ధ్రువీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో అయితే 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లోపు), 11) ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు.

## యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్/ఇండియా (యూఎస్ ఎయిడ్ /ఇండియా)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న భారత రైల్వే

**విజయవాడ, (పీఐబీ):** 2030 నాటికి శూన్య కర్బన విడుదల లక్ష్యంగా భారత రైల్వే శాఖ కృషి చేస్తోంది. వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి వ్యూహాత్మకంగా పని చేస్తున్న రైల్వే శాఖ లక్ష్య సాధన కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం, ఇంధన సామర్థ్యం పెంపుదల కోసం యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్/ఇండియా ( యూఎస్ ఎయిడ్ /ఇండియా) తో రైల్వే శాఖ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 2023 జూన్ 14న యూఎస్ ఎయిడ్ /ఇండియా, రైల్వే శాఖ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఒప్పందంపై రైల్వే బోర్డు చైర్మన్,సీఈఓ శ్రీ నవీన్ గులాటీ సమక్షంలో రైల్వే బోర్డు సభ్యుడు (ట్రాక్షన్ అండ్ రోలింగ్ స్టాక్), యూఎస్ ఎయిడ్ /ఇండియా డిప్యూటీ అడ్మినిస్ట్రేటర్ ఇసాబెల్ కోల్‌మన్ సంతకాలు చేశారు.

అమెరికా ప్రభుత్వానికి చెందిన చెందిన యూఎస్ ఎయిడ్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి అంశాలకు సహకారం అందిస్తోంది. ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయం, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధనం, వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రపంచ ఆరోగ్యం, ప్రజాస్వామ్యం , సంఘర్షణ నివారణ , నిర్వహణ, మానవతా దృక్పథంతో సహాయం అందించేందుకు అంతర్జాతీయంగా కార్యక్రమాలు అమలు చేస్తోంది.

అవగాహన ఒప్పందం కింద భారతీయ రైల్వేలకు యూఎస్ ఎయిడ్ సాంకేతిక సహాయం, కార్యక్రమాల అమలుకు తోడ్పాటు అందిస్తుంది. ఈ కింది అంశాలపై యూఎస్ ఎయిడ్, భారతీయ రైల్వేలు కలిసి పనిచేస్తాయి.:

శనివారం 24-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

**పంచాంగం**

**తిథి : శు. పంచమి సా. 04.26**

**నక్షత్రం : మఖ తె. 04.55**

**వర్జ్యం : ప. 03.36 ల 05.22**

## రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేసిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సకాలంలో రైతులు వరి విత్తనాలు వేసుకొని మంచి దిగుబడులను సాధించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలిస్తూ దాడి రత్నాకర్ అన్నారు. గవరపాలెం కర్రి వారి వీధిలో రైతులకు వరి విత్తనాలను అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ గారి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులు ఆర్ జి ఎల్ రకం వరి విత్తనాలను ఫారం నుంచి ప్రతి ఏడాది రప్పించుకొని ఆ విత్తనాలతో వరి పంటలను వేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వరి పంట పండించే విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 80 వ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ సిలపరిశెట్టి బాబి, స్థానిక రైతులు కర్రి మోదు నాయుడు, పాలిమేర ఆదిబాబు, కర్రి కృష్ణ, సన్యాస అప్పారావు, బలరాం, వెంకట సత్యనారాయణ, కొణతాల ఉమామహేశ్వరరావు, శ్యామ్, కర్రి అచ్చయ్య నాయుడు, రమేష్, అప్పలనాయుడు, కర్రి గంగాధర్ పాల్గొన్నారు.

## సెషన్ ఆర్కిటిక్ జీవవైవిధ్యం యొక్క సంరక్షణ మరియు పర్యవేక్షణను ఉద్దేశించి ప్రసంగిస్తుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సెయింట్ పీటర్స్ బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ లో జరిగిన 'ప్రొటెక్టింగ్ అండ్ మానిటరింగ్ ఆర్కిటిక్ బయోడైవర్సిటీ' సెషన్ లో పాల్గొన్నవారు ఫార్ నార్త్ లోని పర్యావరణ వ్యవస్థలపై వాతావరణ మార్పుల ప్రభావం, పరిశీలన మరియు పర్యవేక్షణ వ్యవస్థల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం మరియు పర్యావరణానికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం యొక్క వివిధ అంశాలపై చర్చించారు. 2021-2023లో ఆర్కిటిక్ కౌన్సిల్కు రష్యా అధ్యక్షత వహించే కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా ఈ సమావేశం జరిగింది, వీటిని రోస్కాంగ్రెస్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది.

"ఆర్కిటిక్ జోన్ యొక్క ప్రత్యేక సహజ మరియు వాతావరణ లక్షణాలు, దాని బలహీనత, దాని జీవవైవిధ్యం యొక్క ప్రత్యేకత మరియు స్వదేశీ ప్రజల జీవితానికి దాని ప్రాముఖ్యత కూడా ఈ సహజ ప్రాంతంలో ప్రత్యేక నియంత్రణ ఫ్రేమ్వర్క్ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నిర్దేశిస్తాయి. నేడు, రష్యన్ ఆర్కిటిక్ లో వాతావరణ మార్పులు మరియు పర్మాఫ్రాస్ట్ కరిగిపోతున్న మధ్య జీవవైవిధ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక వాతావరణ నిబంధనలను కొన్ని చట్టాల శాఖల్లో చేర్చడం ద్వారా దీనిని న్యాయ స్థాయిలో పరిష్కరించవచ్చు. స్టేట్ డ్యూమా ప్రస్తుతం రెండు సంబంధిత రెగ్యులేటరీ లీగల్ చట్టాలను పరిశీలిస్తోంది. ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ సిస్టమ్ను మరింత అభివృద్ధి చేయడం కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది"

# (మొదటి పేజీ తరువాయిలు)

### పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే

సచివాలయాల ద్వారా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే దీన్ని తీసుకు వచ్చాం కులం చూడకుండా, మతం చూడకుండా, చివరకు వారు ఏ పార్టీవారో చూడకుండా, రాజకీయాలకు తావే లేకుండా ఎక్కడా ఒక్క రూపాయికూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా పౌరసేవలు అందించడం మన ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యింది ప్రతిపక్షాలకు అజెండా అన్నది ఏదీ మిగల్లేదు. ఇంతకుముందు రేషన్ కార్డులు కావాలని, ఇళ్లపట్టాలు కావాలని, పెన్షన్లు కావాలని.. ఇంతకుముందు రోజుల్లో చూసేవారు.

పెన్షన్లు కానివ్వండి, రేషన్ కార్డులు కానివ్వడం, ఇళ్లపట్టాలు కానివ్వండి, ఎలాంటి సర్టిఫికెట్లు కావాలన్నా.. అత్యంత పారదర్శకంగా, లంచాలకు తావులేకుండా వివక్షకు చోటు లేకుండా గ్రామస్థాయిలోనే ఇవన్నీ అందుతున్నాయి

ఈ క్యాంపులు ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారో ముందుగానే తెలియజేస్తారు. ఆ రోజు దగ్గరుండి క్యాంపు వద్దకు తీసుకెళ్తారు. సమస్య పరిష్కారమయ్యేలా వారికి తోడుగా ఉంటారు.

మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈఓపీఆర్డీ ఒక టీమ్ కాగా.. ఎంపీడీఓ, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒకరోజు పూర్తిగా గడిపేలా చూస్తారు.

జులై 1 నుంచి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతోపాటు సేవా చార్జీలు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందిస్తారు.

జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఫోన్ నంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో అందిస్తుంది.

రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది పౌరులకు చేరువయ్యేలా 1.6 కోట్ల కుటుంబాలను సందర్శిస్తూ, జూలై 1 నుంచేఈ కార్యకమం నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 సురక్ష క్యాంపులు జరుగుతాయి. ఇందులో 1.5 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వోద్యోగులు, 2.6 లక్షల మంది వలంటీర్లు పాల్గొంటారు. ఇక 26 జిల్లాలకు 26 మంది ప్రత్యేక ఐఏఎస్ అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులు ఈ క్యాంపులను తనిఖీ చేస్తారు. ప్రోగ్రాం పురోగతిపై జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్ష నిర్వహిస్తారు. అలాగే, సీఎం కార్యాలయ అధికారులు ఈ కార్యక్రమంపై వారం వారం సమీక్ష నిర్వహిస్తారు.

వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఉత్సాహవంతులు ఇళ్లను సందర్శించినప్పుడు ఇంటి యజమాని ఇంటివద్ద లేకపోయినప్పటికీ వారికి సమీపంలో క్యాంపు జరిగే రోజు నేరుగా అక్కడకు వెళ్లినట్లయితే వలంటీర్లతో కూడిన ఈ టీమ్ '1902' హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తుంది. ఇక గ్రామంలో.. సచివాలయ పరిధిలో ఏ రోజు ఈ కార్యక్రమం జరుగుతుందో తెలుసుకోవాలంటే టోల్ ఫ్రీ నంబర్ '1902' కి కాల్ చేయాలి. లేదా https://vswsonline.ap.gov.in/home వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

### శ్రీవాణి ట్రస్ట్ నిధుల లెక్కలు ..

శిక్షిస్తారని వ్యాఖ్యానించారు.

**ఆదాయంర..ఖర్చుల లెక్కలిలా:** వాణి ట్రస్టును ప్రారంభించిన తరువాత దళారీ వ్యవస్థను రూపుమాపామని... మొదటి ఆరు నెలల్లోనే ప్రక్షాళణ చేపట్టామని తెలిపారు. 70 మంది దళారులను అరెస్ట్ చేశామని... 214 కేసులు నమోదు చేశామన్నారు. 2019 సెప్టెంబర్ 23 నుంచి శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలు సమర్పించిన భక్తులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. అప్పటి నుంచి శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తుల నుంచి భారీ స్పందన లభిస్తోందన్నారు. 8,24,400 మంది భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనం చేసుకున్నారని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు నిధులు ఎక్కడా దుర్వినియోగం కావడం లేదని స్పష్టం చేశారు. రూ.500, రూ.300లకు భక్తులకు రసీదు ఇవ్వడమనేది అవాస్తవమని చెప్పారు. శ్రీవాణి ట్రస్టుకు విరాళాలు ఇచ్చిన భక్తులకు రాజ్యమార్గం ద్వారా స్వామి వారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులు వివిధ బ్యాంకుల్లో రూ.602.60 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని.. సేవింగ్స్ ఖాతాలో రూ.139 కోట్ల నిధులు ఉన్నాయని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు నిధుల డిపాజిట్ల ద్వారా రూ.36.50 కోట్ల వడ్డీ వచ్చిందని వెల్లడించారు.

**చట్టపరమైన చర్యలు తప్పవు**

పలు కార్యక్రమాల నిర్వహణకు గాను రూ.120.24 కోట్లు ఖర్చు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసిన ప్రతీ ఒక్క భక్తుడికి రసీదులు ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 8 లక్షల మందికిపైగా భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామి వారిని దర్శించుకోగా.. ఎవరు టీటీడీపై ఆరోపణలు చెయ్యలేదన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనానికి వెళితే రసీదులు ఇవ్వలేదంటూ టీటీడీపై ఆరోపణలు చేయటాన్ని ఖండించారు. ఆధారాలు లేకుండా రాజకీయ పరంగా నిరాధారమైన ఆరోపణలు చెయ్యడం తగదని హితవు పలికారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఆరోపణలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని వైవీ సుబ్బారెడ్డి హెచ్చరించారు.

### విశాఖలో ఎకరం అమ్మితే తెలంగాణలో 150 ఎకరాలొస్తాయ్-కేసీఆర్ కు అమర్నాథ్ కౌంటర్

వెళ్లిపోతున్నాయంటూ అవాస్తవాలు చెబుతున్నారని, కానీ సీఎం జగన్ బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు.

అలాగే వారాహి విజయయాత్రలో స్క్రిప్ట్ చంద్రబాబుది అయితే, స్పీచ్ పవన్ కల్యాణ్‌దన్నారు. ఉపవాసాలు చేస్తే ముఖ్యమంత్రి కాలేరని స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందాలన్నారు. తాను ఓడిపోతానని పవన్ కళ్యాణ్‌కు ఇప్పటికే క్లారిటీ వచ్చిందని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు వల్లే పవన్ కు ప్రాణహాని ఉందన్నారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను చంపేద్దాం అనుకున్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబు బిస్కెట్ల కోసం పవన్ కళ్యాణ్ కాపులను తాకట్టు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.

### పాన్-ఆధార్ లింక్ గడువు పొడిగించే అవకాశం ఉందా?

వాటికి పాన్ కావాల్సిందే. మరి పాన్ కావాలంటే అది యాక్టివ్ గా ఉండాలి కదా. అందుకే ఈ అనుసంధానం. నిపుణులు అయితే పాన్ ఆధార్ లింక్ గడువు పొడిగించడం సరైనదన్న అభిప్రాయంతో ఉన్నారు.

"పాన్-ఆధార్ అనుసంధాన గడువు జూన్ 30 వరకు ఉంది. కానీ, ఐటీఆర్ ల దాఖలు గడువు జులై 31 వరకు ఉంది. కనుక ఈ విషయంలో గందరగోళం లేకుండా గడువు పొడిగించడమే సరైనది" అని ఐఆర్ఎస్ మాజీ అధికారి సుజీత్ బంగార్ అభిప్రాయపడ్డారు. ఇక నీరజ్ భగత్ అండ్ కో కంపెనీ ఎండీ సీఏ రుచికా భగత్ మాట్లాడుతూ.. "ఓ వ్యక్తి పాన్, ఆధార్ లింక్ చేసుకోకపోతే పని చేయకుండా పోతుంది. దీంతో రిటర్నులు దాఖలు చేయలేరు. అందుకే గడువు లోపు అనుసంధానించుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వం తగినంత వ్యవధి ఇచ్చింది. కనుక ఇకమీదట గడువు పొగించకపోవచ్చు. గడువు పొడిగిస్తారని చూడకుండా అనుసంధానించుకోవాలి" అని చెప్పారు.

### భారత్‌లో మైనారిటీల భద్రతపై మోదీకి అమెరికన్ జర్నలిస్ట్ ప్రశ్న

చెప్పారు. ప్రజాస్వామ్యమే మాకు స్ఫూర్తి. అది మా ప్రతి నరంలో అది ప్రవహిస్తోంది. మేం ప్రజాస్వామ్యంలో ఉంటున్నాం. మా పూర్వికులు ప్రజాస్వామిక విలువల ఆధారంగా రాజ్యాంగంలో కొన్ని పదాలు చేర్చారు. ఆ రాజ్యాంగ మూల సూత్రాల ఆధారంగానే ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో కులం, మతం లేదా లింగం ఆధారంగా ఎలాంటి వివక్షకు చోటు లేదు. ఇక ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేటప్పుడు మానవీయ విలువలు, మానవత, మానవ హక్కులు లేకపోతే అది ప్రజాస్వామ్యం కాదు. కాబట్టి మాది ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటున్నప్పుడు వివక్ష అనే ప్రశ్న తలెత్తదు. అందుకే భారత్ సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, ఇంకా సబ్‌కా ప్రయాస్ అనే ప్రాథమిక సూత్రాలతో నడుస్తుంది.

భారతదేశంలో ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉన్నాయి. మతం, కులం, వయసు, లింగం, ప్రాంతం ఆధారంగా కాకుండా, అర్హులైన వారంతా ఈ ప్రయోజనాలను పొందుతారు. అందుకే భారత ప్రజాస్వామ్య విలువల్లో వివక్ష లేదు." అని నరేంద్ర మోదీ అన్నారు.

### విశాఖలో ఘోర రోడ్డుప్రమాదం

నిమిత్తం పేజీటిర్ ను తరలించారు. నేరు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాళేరో వాహన డ్రైవర్ నిద్రమత్తు కూడా ప్రమాదానికి కారణం కావచ్చని అనుమా నిస్తున్నారు. బీహార్ నుంచి వచ్చిన వీరంతా -హెచ్ పీసీఎల్ సహా పలు సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

### చిరుధాన్యాల సాగుతో పుష్కలమైన ఆర్థిక ప్రయోజనాలు

పేర్కొన్నారు. చిరుధాన్యాలకు, పప్పు దినుసులకు రానున్న రోజుల్లో మంచి ఆదరణ ఉంటుందని, దానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రబీ పంటలకే కాకుండా అన్ని సీజన్లలో పండే పంటలకు సరైన మద్దతు ధర లభించేలా. తమ వంతు కృషి చేస్తామని, దీనిలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**ఉత్పత్తి వ్యయానికి అనుగుణంగా మద్దతు ధర నిర్ణయించాలి : నాగిరెడ్డి**

పంటల సాగులో అవుతున్న ఉత్పత్తి వ్యయానికి అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణ యించాలని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్య వసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి పేర్కొన్నారు. సీఏసీపీని రాజ్యాంగ బద్ద సంస్థగా ఉన్నతీకరించాలని డిమాండ్ చేశారు. కేవలం సూచనలు, సిఫార్సులే కాకుండా రైతులు సంతోషంగా ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ధరల కమిషన్ ముందు నాగిరెడ్డి ప్రస్తావించారు. రాజకీయ కోణంలో కాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మ ద్దతు ధరలను నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు. సరైన సమయంలో సరైన విధంగా కేంద్ర ప్ర భుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందని లేదంటే అటు రైతులు, ఇటు ప్రజలు విపత్కర ప రిస్థితులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. దేశంలోని రైతుల స్థితిగతులను, ఇతర ప రిస్థితులను అధ్యయనం చేసి ఆహార భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

**రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది**

రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను కమిషన్ సభ్యులకు వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని తెలిపారు. పంట కాలానికి గాను సాగుకు ఉపయోగపడే విధంగా ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ఇందులో కేంద్ర సాయం రూ.6వేలు ఉందని స్పష్టం చేశారు. కేంద్ర విధానాలకు అనుగుణంగా ధరలు కల్పిస్తున్నామని, మార్కెటింగ్ సదుపాయం క ల్పిస్తున్నామని చెప్పారు. పశువులకు తక్షణ వైద్యం అందించేలా రాష్ట్ర వ్యాప్తంగా 400 అంబులెన్సులను సమకూర్చామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను సకాలంలో సేక రిస్తున్నామని, గిట్టుబాటు కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు మిల్లెట్లను అందిస్తున్నామని, ఇటీవల కాలంలో రాగి జావను కూడా అందజేశామని గుర్తు చేశారు. వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు.

సదస్సులో సీఏసీపీ (వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరలు) కమిషన్ సభ్యులు డా. న వీన్ ప్రకాశ్ సింగ్, అనుపమ్ మిత్ర, రతన్ లాల్ దగా, ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, విశాఖపట్నం జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ప్రారంభం



**పార్వతీపురం:** జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కావలసిన సేవలను అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అర్హత ఉండి పథకం అందని లబ్దిదారులను గుర్తించి వారికి పథకాలు అందించడమే ఈ పథకం లక్ష్యం అన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీదారులను గుర్తించి ఈ పథకం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని, పరిష్కారం కాని వాటికి అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరంగా తెలియజేయాలని తెలిపారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో కురుపాం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణి, అలజంగి జోగారావు, టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు సి.విష్ణు చరణ్, కల్పనా కుమారి, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 24-06-2023

# ఈ నెల 25న రైతు బాంధవుడు వివి రమణ శతజయంతోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రైతు బాంధవుడు, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ వ్యవస్థాపకులు వి.వి. రమణ శతజయంతోత్సవం 25న స్థానిక పెంటకోట కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం స్థానిక గవరపాలెం రైతు భారతి కళ్యాణ మండపంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి గవరపాలెం వాసి అయిన విల్లూరి వెంకటరమణ (వి.వి రమణ) ఉత్తరాంధ్రలో ఈ పేరు వినని రైతాంగం ఉండదు అంటే అతిశక్తి కాదు. అనకాపల్లి లో వ్యవసాయదారుల సంఘాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతుల శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిన వివి రమణ అని అన్నారు 1923 మే 15న విల్లూరి జోగినాయుడు మహాలక్ష్మమ్మల నాలుగవ సంతానం ఆయన అన్నారు. ఎంఏ విద్యను అభ్యసించిన వివి రమణ రైతు బంధువులుగా పేరుగాంచిన ఆచార్య ఎన్జీరంగా, గౌతు లచ్చన్న ల శిష్యునిగా రైతుల పక్షాన నిలిచి రైతాంగ సేవలో ప్రజాభిమానాన్ని పొందిన ఆయన 31 ఏళ్లకే రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ,రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ , లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహోన్నత నేతలతో కలిసి పని చేశారు. రైతులతో కిసాన్ యాత్ర నిర్వహించి దేశవ్యాప్తంగా పేరుగాంచారు. అనకాపల్లి ప్రాంతంలో రైతులకు ఆదాయం లభించాలంటే చెరుకు పంటను విస్తారంగా పండించి తద్వారా ఆదాయం లభించేందుకు చక్కర కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. కార్యసాధకుడైన రమణ రైతుల భాగస్వామ్యంతో తుమ్మ పాలలో ఉన్న ప్రైవేటు ఫ్యాక్టరీని కొనుగోలు చేసి సహకార రంగంలో స్థాపించి రైతాంగానికి ఎంతో మేలు చేశారు. స్వతంత్ర పార్టీ, కృషి కార్ లోక్ పార్టీలలో ప్రముఖ పాత్ర వహించిన వివి రమణ రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారని వీరభద్రరావు తెలిపారు. లోక్సభకు పోటీ చేసి ఓటమి పొందిన వివి రమణను మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డికాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఉత్తరాంధ్ర నుండి మంత్రి పదవి ఇస్తామని చెప్పిన రమణ తిరస్కరించారు అన్నారు. సిద్ధాంతాలు కట్టుబడి స్వతంత్ర పార్టీలోనే ఉంటూ రైతాంగ సేవలో ఆయన కొనసాగారు. 1978లో ఆయన అనకాపల్లిలో తన స్వగృహంలో అంతిమ శ్వాస విడిచారు. ఆయన మరణించి 45 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ విశాఖ వాసుల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచి ఉన్నారని వీరభద్ర రావు అన్నారు.



2023 నాటికి రమణ జన్మించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వివి రమణ జయంతోత్సవం నిర్వహించేందుకు సంకల్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు హాజరవుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు దాడి వీరభద్రరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ , మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాధీశ్వరరావు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి వేగి సూర్య అప్పారావు, మాజీమంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పాల్గొంటున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే వివి రమణ శతజయంతోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వాన కమిటీ పుర ప్రజలను కోరింది. సమావేశంలో వివి రమణ కుమారులు విల్లూరి రంగాజీ, విల్లూరి లక్ష్మణరావు, కొణతాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విధి లిఖితం

మైక్రో సాఫ్ట్ అధినేత సత్యానాదెళ్ళ గారు వేల కోట్లు సంపాదించారు. కానీ వారికి పూర్తి అంగవైకల్యం ఉండి వీల్ ఛైర్ కు మాత్రమే పరిమిత మైన కొడుకు ఉండేవాడు. అతను దాదాపు 25yrs అలాగే జీవించి ఇటీవలే మరణించాడు. మరి వారికి వచ్చిన ఈ దురదృష్టం ఎందరికి తెలుసు?.

మాగుంట సుబ్బరామిరెడ్డి గారు వేలకోట్లు సంపాదించారు. వారికి మానసిక వికలాంగుడైన కొడుకు ఉండేవాడు. అతనికి అంగరంగ వైభవంగా పెళ్ళి చేశాడు. కానీ అది కూడా ఫలించలేదు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు కూడా వందల కోట్ల ధనము సంపాదించాడు. అయినా గానీ వారి మొదటి భార్య చనిపోతే ప్రేమ తో పట్టెడు అన్నం పెట్టే వాళ్ల లేరు. అలాగని రెండో పెళ్ళి చేసుకుంటే కుటుంబ కలహాలతో పదవీచ్యుతుడై మనస్తాపం తో చనిపోయాడు.

రేమండ్స్ అధినేత విశ్వపతి సింఘానియా తన స్వశక్తితో రేమండ్స్ కంపెనీ ని అభివృద్ధి చేశాడు వేలకోట్ల ఆస్తులను తన పుత్ర రత్నానికి బహుమతి గా ఇచ్చాడు. ఇంత చేస్తే ఆ పుత్రుడే వారిని తమ ఇంటి నుంచి బయటకు గెంటేశాడంటే ఎంత హృదయ విదారకంగా ఉంటుంది.

ఎంత సంపాదించామో ముఖ్యం కాదు. ధర్మ మార్గం లోజీవించడం ముఖ్యం. పిల్లలకు ఇతర కుటుంబ సభ్యులకు మంచి సంస్కారం అందించాలి. ఇలా ఉంటూ మన శక్తి మేరకు సంపాదిస్తూ వచ్చిన డబ్బు ను ఆస్తులను ఒక ధర్మకర్త వలె ఖర్చు పెట్టాలి. అప్పుడే ఆ డబ్బు సుఖమును తృప్తి ని ఇస్తుంది. తృప్తి సుఖము ఉంటే అన్నీ ఉన్నట్లే.

డబ్బు తనతో పాటు కొంత చెడును కూడా తీసుకుని వస్తుంది. డబ్బు ఉంటే అహంకారం వస్తుంది. ఆ అహంకారమే అన్ని అనర్థాలకు కారణమవుతుంది. కావున ఇతరుల ఆస్తులను గూర్చి అసూయ పడ కూడదు.

ఉన్న దానితో సంతోషిస్తూ తెలివితేటలతో ఎక్కువ సంపాదించే కృషి చేయాలి.

మంచి ఆకలివేయడం, మంచి భోజనం, మంచి నిద్ర, సంఘంలో గౌరవ ప్రదమైన జీవితం ఉంటే చాలా ధనవంతులము, అదృష్ట వంతులము కూడా. దానికి తోడు ప్రశాంతమైన, ధర్మ మార్గం లో జీవనం. ఇవి ఉంటే అన్నీ ఉన్నట్లే.

ఎప్పుడూ సుఖాలు ఉండవు. కష్టపడిన వారు సుఖపడే అవకాశం కూడా ఉంటుంది. కష్టపడేవారు హాయిగా భోజనం చేసి హాయిగా నిద్రపోతారు.

శేషప్ప కవిగారు సరళమైన తెలుగు పదాలతో ఇలా చెప్పారు.

"తల్లి గర్భము నుంచి ధనము తేడెవ్వడు

వెళ్ళి పోయెడినాడు వెంటరాడు, లక్షాధికారైన లవణమన్నమె గాని మెండుబంగారంబు మింగబోడు.

ఎక్కువ డబ్బు సంపాదించినా అశాంతికి దారితీస్తుంది.

కోరికలే అన్ని దుఃఖాలకు మూలకారణం. తక్కువ కోరిక లతో తృప్తిగా హాయిగా సమాజం లో గౌరవప్రదంగా జీవించడం చాలా అదృష్టం.

### జగన్ మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో తొలి మహిళా హోం మంత్రి తానేటి వనిత పుట్టినరోజు

తానేటి వనిత నవ్యాంధ్ర తొలి మహిళా హోం శాఖా మంత్రి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కొవ్వూరు శాసనసభ నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తొలి మంత్రి వర్గంలో తానేటి వనిత మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత మంత్రి వర్గ విస్తరణలో జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర హోం శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

తానేటి వనిత ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురంలో జూన్ 24, 1975 న జొన్నకూటి బాబాజీరావు, సుశీలమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి జొన్నకూటి బాబాజీరావు గోపాలపురం మాజీ ఎమ్మెల్యే. వనిత విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నుండి 1995లో ఎమ్మెస్సీ పూర్తి చేసారు. రాజకీయాల్లోకి ప్రవేశించక మునుపు నల్లజర్లలోని సహకార జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేసారు. వనిత భర్త డా శ్రీనివాస్ ప్రముఖ వైద్యులు. ఈ దంపతులకు ఒక కుమార్తె .

వనిత తండ్రి వారసత్వం అందుకొని 2009లో రాజకీయాల్లోకి వచ్చి గోపాలపురం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి మద్దాల సునీత పై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. 2012లో టీడీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 4 నవంబర్ 2012లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. 2014 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొవ్వూరు నుండి పోటీ చేసి టిడిపి అభ్యర్థి కేఎస్ జవహర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ రెట్టించిన పట్టుదలతో నియోజకవర్గంలోని ప్రతి గడప కు పార్టీ సిద్ధాంతాలను, విధానాలను చేర్చడంలో సఫలీకృతం అయ్యి 2019 ఎన్నికల నాటికి నియోజకవర్గం పై తనదైన ముద్ర వేసుకున్నారు. కొవ్వూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ వనిత ను తమ ఇంటి ఆడబిడ్డ గా అనుకున్నారు. ఫలితంగా 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కొవ్వూరు శాసనసభ నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత పై 25 వేలకు పైగా మెజార్టీ తో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఆ శాఖ ను సమర్థవంతంగా నిర్వహించారు. 2022 ఏప్రిల్ 11న జరిగిన మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో హోంశాఖ, ప్రకృతి విపత్తుల నివారణ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. తన రాజకీయ గురువు కొవ్వూరు మాజీ శాసన సభ్యులు పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణ బాబు) సూచనలతో, తండ్రి బాబాజీ రావు అండదండలతో , చెరగని ప్రజాభిమానం తో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేద్దాం.

డా జె వి ప్రమోద్ కుమార్, 9676683631.

# జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా కోరారు. శుక్రవారం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వివేకానంద హాల్ నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ ఛైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ ఛైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి, జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, జిల్లాలోని వివిధ ప్రాంతాల గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కృతికా శుక్లా కార్యక్రమం అమలుకు సంబంధించి అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 24వ తేదీ నుంచి వారం, పది రోజులపాటు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది.. గౌరవ ప్రజాప్రతినిధుల సహకారం, సమన్వయంతో ప్రతి ఇంటినీ సందర్శించనున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే గుర్తించి, సమస్య పరిష్కారానికి దరఖాస్తులు నింపి, అవసరమైన పత్రాలను సేకరిస్తారన్నారు. జులై 1వ తేదీ నుంచి తహసీల్దార్, ఈవోపీఆర్డీతో కూడిన ఒక బృందం, ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్తో కూడిన మరో బృందం సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తారన్నారు. అదే విధంగా కార్యక్రమంలో జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్కు ఫోన్ నెంబరు అనుసంధానం, సీసీఆర్సీ కార్డులు, కొత్త రేషన్కార్డు లేదా రేషన్కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో జగనన్న సురక్ష శిబిరాల ఏర్పాటుకు వర్షాల నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. తాగునీరు, భోజన సదుపాయం కూడా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీత, సీపీవో పి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" లో 13 పిర్యాదులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో పిర్యాదులు అధికంగా వస్తున్న నేపద్యంలో జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 3వ జోన్ కు (01), 5వ జోన్ కు (06), 6వ జోన్ కు (03), 8వ జోన్ కు (03) ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియజేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్: 18004250009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "వాట్స్యాప్ నంబర్: 8187897569"కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డ్ నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్స్యాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి నరేంద్ర రెడ్డి, ఎసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# 28న జిల్లాలో సి.యం పర్యటన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 28వ తేదీన జిల్లా పర్యటనకు రానున్న దృష్ట్యా శుక్ర వారం సభాస్థలి, హెలీపాడ్ స్థలాలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు మరియు ముఖ్య మంత్రి కార్యక్రమం సమన్వయ అధికారి తలశిల రఘురాం, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణి, అలజంగి జోగారావు, టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. జగనన్న అమ్మ ఒడి కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొంటారు. చినమేరంగి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హెలీపాడ్ ఏర్పాటుకు, కురుపాం నుండి చినమేరంగి వెళ్లే రహదారిలో సెయింట్ మాంట్ ఫోర్ట్ పాఠశాలకు ఆనుకుని ఉన్న స్థలంలో సభా వేదికను ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. జిల్లాకు మొట్ట మొదటి సారిగా ముఖ్య మంత్రి వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తారనే ఆలోచనతో భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిపాడ్, సభాస్థలి వద్ద బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, పారిశుధ్యం తదితర అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు సి.విష్ణు చరణ్, కల్పనా కుమారి, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, అదనపు ఎస్పీ డా. ఓ. దిలీప్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టైమ్ ఆఫ్ డే (టిఒడి) టారిఫ్ మరియు స్మార్ట్ మీటరింగ్ నియమాల సరళీకృతం

**విజయవాడ, (పీఐబీ):** విద్యుత్ (వినియోగదారుల హక్కులు) నియమాలు, 2020కి సవరణ చేయడం ద్వారా భారత ప్రభుత్వం ప్రస్తుత విద్యుత్ టారిఫ్ వ్యవస్థకు రెండు మార్పులను ప్రవేశపెట్టింది. మార్పులు: టైమ్ ఆఫ్ డే (టిఒడి) టారిఫ్ను ప్రవేశపెట్టడం మరియు స్మార్ట్ మీటరింగ్ నిబంధనలను హేతుబద్ధీకరించడం.

**టైమ్ ఆఫ్ డే (టిఒడి) టారిఫ్ పరిచయం**

రోజులో అన్ని సమయాల్లో ఒకే రేటుతో విద్యుత్ ఛార్జీ విధించే బదులు విద్యుత్ కోసం చెల్లించే ధర రోజులో సమయాన్ని బట్టి మారుతుంది. టిఒడి టారిఫ్ విధానంలో సౌర గంటలలో సుంకం (రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంఘం ద్వారా నిర్దేశించబడిన రోజులో ఎనిమిది గంటల వ్యవధి) సాధారణ టారిఫ్ కంటే 10-20 తక్కువగా ఉంటుంది, అయితే పీక్ అవర్స్లో సుంకం ఉంటుంది 10 నుంచి 20 శాతం ఎక్కువగా ఉంటుంది. టిఒడి టారిఫ్ గరిష్టంగా 10 కెడబ్ల్యూ మరియు అంతకంటే ఎక్కువ డిమాండ్ ఉన్న వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులకు, 1 ఏప్రిల్, 2024 నుండి మరియు వ్యవసాయ వినియోగదారులకు మినహా మిగిలిన వినియోగదారులందరికీ, 1 ఏప్రిల్, 2025 నుండి వర్తిస్తుంది. స్మార్ట్ మీటర్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసిన వెంటనే రోజు టారిఫ్ అమలులోకి వస్తుంది.

కేంద్ర విద్యుత్ మరియు నూతన & పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. సింగ్ మాట్లాడుతూ టిడి వినియోగదారులతో పాటు విద్యుత్ వ్యవస్థకు ఇది ఉభయ తారకం అని అన్నారు. " పీక్ అవర్స్, సోలార్ అవర్స్ మరియు సాధారణ గంటల కోసం ప్రత్యేక టారిఫ్లతో కూడిన టిఒడి టారిఫ్లు, టారిఫ్ ప్రకారం తమ లోడ్ను నిర్వహించడానికి వినియోగదారులకు ధర సంకేతాలను పంపుతాయి. టిఒడి టారిఫ్ మెకానిజంపై అవగాహన మరియు సమర్థవంతమైన వినియోగంతో వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చు. సౌర విద్యుత్తు చౌకైనందున, సౌర గంటలలో సుంకం తక్కువగా ఉంటుంది, తద్వారా వినియోగదారు ప్రయోజనం పొందుతారు. సౌర శక్తి లేని సమయాల్లో థర్మల్ మరియు హైడ్రో పవర్ అలాగే గ్యాస్ ఆధారిత సామర్థ్యం ఉపయోగించబడుతుంది - వాటి ఖర్చులు సౌర శక్తి కంటే ఎక్కువగా ఉంటాయి - ఇది టైమ్ ఆఫ్ డే టారిఫ్లో ప్రతిబింబిస్తుంది.

# మత్తు పదార్థాల నివారణకు పటిష్ట చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో మత్తు పదార్థాలు నివారించడానికి అన్ని వ్యవస్థలు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున సూచించారు. మత్తు పదార్థాల నివారణలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సమర్థవంతగా కృషి చేస్తుందని, ఇతర డిపార్ట్మెంట్ల సహకారంతో మరిన్ని మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. జూన్ 26న జరిగే డ్రగ్ ఫ్రీ అవేర్నెస్ క్యాంపెయిన్ పోస్టర్ను కలెక్టర్ మల్లికార్జున విడుదల చేశారు. సాయంత్రం సమయంలో దాడులు పెంచడం ద్వారా మత్తు పదార్థాలు వినియోగాన్ని అరికట్టే విధంగా మరింత సమర్థంగా పనిచేయాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం SEB డిప్యూటీ కమిషనర్ బాబ్జి రావు, జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు, ఏ ఈ స్ బి శ్రీ నాథుడు, వినీషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దోసకాయలు ఎక్కువగా తింటే కిడ్నీలకు మంచిది కాదా



వేసవిలో చాలా మంది దోసకాయలు తింటారు. అదే విధంగా మామూలు రోజుల్లోనూ వీటిని తింటూనే ఉంటారు. వీటిని తినడం వల్ల దాహం తీరుతుంది. ఆకలిగా అనిపించదు. కడుపులో చల్లగా ఉంటుంది. అందుకే వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే వీటి గురించి కొన్ని షాకింగ్ విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**డీహైడ్రేషన్..** దోసకాయ గింజలు ఫైబర్‌కి మూలం. మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉన్న కుకుర్బిటిన్ అనే సమ్మేళనం ఇందులో పుష్కలంగా ఉంటాయి. అయితే దోసకాయలో మూత్ర విసర్జన సమ్మేళన పరిమాణం తక్కువగా ఉంటుంది. కానీ, దోసకాయను ఎక్కువగా తీసుకుంటే అది శరీరంలోని నీటిని అధికంగా బయటకి పంపుతుంది. దీంతో డీహైడ్రేషన్ తలెత్తుతుంది.

**కిడ్నీలకు ప్రాబ్లమ్..** దోసకాయ పొటాషియానికి మంచి మూలం. ఇది రక్తపోటు సమస్యలను తగ్గిస్తుంది. కానీ, ఎక్కువగా తీసుకుంటే హైపర్ కలేమియా వంటి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్, కిడ్నీల ఆరోగ్యం పాడవ్వడం వంటి సమస్యలకి కారణమవుతుంది.

**ఈ దోసకాయలు అసలే వద్దు..** తాజాగా కట్ చేసిన దోసకాయలు కొన్నిసార్లు చేదుగా కూడా ఉంటాయి. ఎందుకంటే దోసకాయల్లో కుకుర్బిటాసిన్స్, టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనియోయిడ్ వంటి రసాయనాలు ఉండొచ్చు. ఇవి దోసకాయలను చేదుగా మారేలా చేస్తాయి. ఈ డేంజరస్ కెమికల్స్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాణాంతకమైన అలర్జీలను కలిగిస్తాయి.

**రక్తనాళాలపై ఒత్తిడి..** దోసకాయల్లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఇది నాళాలలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. ఇది గుండెకి రక్తాన్ని పంపింగ్ చేసే రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక ద్రవం తీసుకోవడం నాళాల ఒత్తిడిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకి కారణమవుతుంది.

**చివరిగా..** దోసకాయలు మంచివే. కానీ, అవి చేదుగా ఉన్నప్పుడు తినడం, తినాల్సిన వాటి కంటే ఎక్కువ తినడం వల్ల మంచి కంటే ఆరోగ్యానికి నష్టం జరుగుతుంది. ఇదే సూత్రం అన్ని ఆహార పదార్థాలకి వర్తిస్తుంది.

# పసుపు ఛాతీలో కఫాన్నితొలగించి, దగ్గును నివారిస్తుంది



ఛాతీ రద్దీ అనేది చాలా మందిని చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. కానీ తరచుగా దాన్ని ఎలా తొలగించాలి అనేది చాలా మందిని ప్రభావితం చేసే విషయం. అయితే ఆసుపత్రికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు

ఛాతీ రద్దీ సాధారణ రద్దీ కంటే చాలా తీవ్రమైన పరిస్థితి.దీనిని పరిష్కరించడానికి ఏమి చేయాలో తరచుగా గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఛాతీలో కఫం తరచుగా శ్వాసలోపం మరియు ఛాతీ నొప్పి యొక్క అసౌకర్యాన్ని తీవ్రతరం చేస్తుంది.

పసుపు ఇన్ని హెల్త్ కేర్ బెనిఫిట్స్ అందించేది మరేదీ లేదని చెప్పొచ్చు. ఇది విషానికి కూడా అనేక విధాలుగా సంక్షోభం అని చాలా మందికి తెలియదు. ఆరోగ్యానికి చేటు చేసే ఛాతీలో కఫాన్ని పోగొట్టుకోవడానికి పసుపును ఉపయోగించవచ్చు. ఛాతీ ఇన్ఫెక్షన్ల చికిత్సకు పసుపు ఉత్తమమైనది.

పసుపు ఆరోగ్య పరంగా అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కఫం కోసం పసుపును ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో గమనించాలి. గోరువెచ్చని నీటిలో ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మూడు నాలుగు రోజులు ఈ నీళ్ళు తాగితే కఫకట్టు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఛాతీలో ఏదైనా పెద్ద కఫాన్ని తొలగిస్తుంది.

పసుపులాగే అల్లం కూడా ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల కఫమే కాకుండా అనేక ఇతర వ్యాధులకు పరిష్కారాలు కనుగొనవచ్చు. ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ పవర్ చాలా ఉంది.

కావలసిన పదార్థాలు ఐదు లేదా ఆరు అల్లం ముక్కలు, ఒక టీస్పూన్ ఎండుమిర్చి, ఒక టీస్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. నీటిని వేడి చేసి అందులో అల్లం వేసి మరిగించి వీలైనంత వరకు నీటిని వడకట్టాలి. తర్వాత అందులో కాస్త తేనె మిక్స్ చేసి తినాలి. ఇది ఛాతీలో కఫం వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్య సంరక్షణ మరియు అందం రెండింటికీ ఉపయోగించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కఫం చికిత్సకు కూడా ఉపయోగించవచ్చు. ఇది ఛాతీలో కఫం నుండి త్వరగా ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రమాదకరమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితికి ఇది త్వరిత పరిష్కారం.

ఆరోగ్య రక్షణ కోసం మరియు ఛాతీ రద్దీని తగ్గించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రతిరోజూ మీ బుగ్గలపై రుద్దండి. ఇది అన్ని కఫం మరియు జలుబు సమస్యలను నయం చేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుంది.

ఇది కాకుండా, ఛాతీలో కఫం వదిలించుకోవడానికి పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే పద్ధతులు అనడంలో సందేహం లేదు.

మరొక పరిష్కారం ఆవిరి పట్టుకోవడం. ఇది మనమందరం చేసే పని, కానీ మనం కొద్దిగా భిన్నమైన రీతిలో ఆవిరిని పట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం. ఆవిరి పట్టాలంటే కొద్దిగా కర్పూరం తులసిని ఐదు కప్పుల నీళ్లలో వేసి ఆవిరి మీద ఉడికించాలి. ఇది కఫాన్ని వదులుతుంది. ఈ ఆవిరి సంగ్రహణ పెద్ద అస్థిరమైన కఫాన్ని కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

# రోజుకు ఎన్ని నీళ్లు తాగాలో.. ఫార్ములా చెప్పిన ఎక్స్‌పర్ట్స్



మనం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి రోజూ తగినంత నీరు తాగడం తప్పనిసరి. నీరు మనల్ని హైడ్రేట్‌గా ఉంచి, శరీరంలోని మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. అయితే, శరీరాన్ని శుభ్రపరచడానికి ఎంత నీరు త్రాగాలి? అనే ప్రశ్నకు చాలా మంది దగ్గర సమాధానం ఉండదు. నీరు తక్కువగా తాగినా? ఎక్కువగా తీసుకున్నా.. ఆరోగ్యానికి నష్టం జరిగే అవకాశం ఉంది.

సరిపడా నీళ్లు తాగితే.. ఈ లాభాలు ఉంటాయి. నీరు శరీరంలో అనేక విధులు నిర్వహిస్తుంది. కణాలకు పోషణ, ఆక్సిజన్ పంపిణీ చేస్తుంది. మూత్రాశయం, శరీరం నుండి మురికిని (బాక్టీరియా, టాక్సిన్స్) తొలగిస్తుంది. సరైన జీర్ణక్రియ మలబద్ధకాన్ని నివారిస్తాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీర భాగాలు, కణజాలాలను రక్షిస్తుంది. సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేస్తుంది. సరిపడా నీళ్లు తాగకపోతే నష్టాలు. కిడ్నీ సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ సమస్య, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సంబంధమైన సమస్యలు, శరీరం తాజాదనాన్ని కోల్పోవడం, అధిక బరువు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు మొదలైన సమస్యలు ఎదురవుతాయి.

**నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వచ్చే నష్టాలు..**

మీరు నీరు ఎక్కువగా త్రాగితే, అది ఓవర్‌హైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీని వల్ల తరచుగా మూత్రవిసర్జన, శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లేకపోవడం, వికారం, చేతులు, కాళ్ల రంగులో మార్పు, కండరాల తిమ్మిరి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు ఉన్నాయి.

**ఎన్ని నీళ్లు తాగాలి..**

మన వయస్సు, శారీరక శ్రమ, జండర్, ఉష్ణోగ్రత, శరీర బరువుపై మనం ఎన్ని నీళు తాగాలో ఆధారపడి ఉంటుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పేర్కొంది. తి గంటకు 2 నుంచి కప్పుల నీరు త్రాగాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. వాతావరణం వేడిగా ఉంటే, రు వ్యాయామం చేస్తుంటే వాటర్ క్వాంటిటీ ఇంకా పెంచాలి. ఒక ఆరోగ్యకరమైన మనిషి ఒక రోజులో 2-3 లీటర్ల నీరు త్రాగాలి.

**మీ యూరిన్‌ను టెస్ట్ చేయండి..**

మన యూరిన్ రంగు.. మన ఆరోగ్యం గురించి చెబుతుంది. మన యూరిన్ ముదురు రంగులో ఉంటే.. అది డీహైడ్రేషన్‌కు సంకేతం. అదే సమయంలో, తరచుగా క్లియర్‌గా యూరిన్ వస్తే.. ఓవర్-హైడ్రేషన్‌కు కారణం.

# జుట్టు పెరగడానికి మరియు చుండ్రు తగ్గించడానికి జుట్టుకి గ్లిజరిన్ ఎలా ఉపయోగించాలి

గ్లిజరిన్ బ్యూటీ కేర్ ప్రొడక్ట్స్ లో ఉపయోగించే ఒక గొప్ప పదార్థం. ఇది షాంపూలు, కండిషనర్లు, సబ్బులు, బాడీ లోషన్లు మొదలైన వాటిలో కూడా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. గ్లిజరిన్ వాతావరణం నుండి తేమను తీసి జుట్టులో ఉంచడానికి సహాయపడుతుంది.

గ్లిజరిన్ స్కాల్ప్‌కు తేమను అందించి, ఆరోగ్యవంతమైన జుట్టును ప్రోత్సహిస్తుంది. పొడి మరియు దురద స్కాల్ప్ కోసం ఇది విలువైనది. గిరజాల మరియు మందపాటి జుట్టుతో సహా అన్ని రకాల జుట్టుకు గ్లిజరిన్ అనుకూలంగా ఉంటుంది.

జుట్టుకు గ్లిజరిన్ ప్రయోజనాలు తేమను నిలుపుకుంటుంది - చర్మం వలె, జుట్టుకు తేమ అవసరం. గ్లిజరిన్ జుట్టు మరియు స్కాల్ప్ హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది వాతావరణం నుండి తేమను జుట్టులోకి లాగడం ద్వారా జుట్టును మృదువుగా మరియు తేమగా చేస్తుంది. జుట్టు పొడవును మెరుగుపరుస్తుంది - గ్లిజరిన్ జుట్టును బాగా హైడ్రేట్ చేస్తుంది కాబట్టి, ఇది విరిగిపోకుండా చేస్తుంది మరియు జుట్టు పొడవును పెంచుతుంది.

జుట్టు కోసం గ్లిజరిన్ యొక్క ప్రయోజనాలు తల దురదను నివారిస్తుంది - గ్లిజరిన్‌ను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల తల పొడిబారడం మరియు దురదను నివారించవచ్చు. చుండ్రును నివారిస్తుంది- చుండ్రు అనేది చాలా మందికి సాధారణ సమస్య. మీరు చుండ్రును వదిలించుకోవడానికి గ్లిజరిన్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. స్ప్లిట్ ఎండ్‌లను నివారిస్తుంది - గ్లిజరిన్ ఆధారిత హెయిర్ స్ప్రేని రోజూ ఉపయోగించడం వల్ల చివర్లు చీలిపోవడాన్ని నివారించవచ్చు. జుట్టుకు పోషణ కోసం హెయిర్ వాష్ తర్వాత గ్లిజరిన్ హెయిర్ స్ప్రేని ఉపయోగించండి.

గ్లిజరిన్ హెయిర్ స్ప్రే ఈ హెయిర్ స్ప్రే చేయడానికి మీకు స్ప్రే బాటిల్, నీరు, రోజ్ వాటర్, ఎసెన్షియల్ ఆయిల్ మరియు గ్లిజరిన్ అవసరం. కంటైనర్‌లో 1/4 వంతు నీరు నింపి, 1/2 కప్పు రోజ్ వాటర్ వేసి, 2-3 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల గ్లిజరిన్ వేసి బాగా షేక్



చేయండి. మీ జుట్టును తడి చేసి, మీ జుట్టు మీద అప్లై చేయండి మరియు మీ జుట్టును దువ్వెన చేయండి. ఇలా చేయడం వల్ల పొడిబారిన మరియు చిట్లిన జుట్టుకు పోషణ లభిస్తుంది. మీకు ఆయిల్ స్కాల్ప్ ఉంటే, మీ జుట్టు పొడవు మరియు చివర్లలో మాత్రమే ఉపయోగించండి.

గ్లిజరిన్ మరియు గుడ్డు హెయిర్ మాస్క్ దీని కోసం మీకు ఒక గుడ్డు, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్ అవసరం. అన్ని పదార్థాలను కలపండి మరియు హెయిర్ బ్రష్‌ని ఉపయోగించి జుట్టుపై సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును బాగా కడగాలి.

కండీషనర్‌కు గ్లిజరిన్ జోడించండి 100ml సీసా కండీషనర్‌కు 20ml గ్లిజరిన్ జోడించండి. బాటిల్‌ని బాగా కదిలించి కలపాలి. ఎప్పటిలాగే మీ జుట్టుకు కండీషనర్ ఉపయోగించండి. జుట్టును సమర్థవంతంగా హైడ్రేట్ చేయడానికి కండీషనర్‌ను కడిగే ముందు ఎల్లప్పుడూ కనీసం 3-4 నిమిషాలు వేచి ఉండండి.

గ్లిజరిన్ మరియు తేనె మాస్క్ సమాన పరిమాణంలో తేనె మరియు గ్లిజరిన్ కలపండి. హెయిర్ బ్రష్ ఉపయోగించి జుట్టుకు సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు మృదువైన మరియు మృదువైన జుట్టును పొందవచ్చు.

అలోవెరా, గ్లిజరిన్ ఇది మీ జుట్టుకు చికిత్స చేయడానికి గ్లిజరిన్‌ని ఉపయోగించే మరొక మార్గం. ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్‌లో 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ మిక్స్ చేసి 3-4 నిమిషాల పాటు తలకు మృదువుగా మసాజ్ చేయండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పరిమాణం పెరుగుతుంది.

కాస్టర్ ఆయిల్ మరియు గ్లిజరిన్ ఆముదం మరియు గ్లిజరిన్ యొక్క పోషక లక్షణాలతో, ఈ మాస్క్ మీ జుట్టును మృదువుగా మరియు తేమగా ఉంచుతుంది. గ్లిజరిన్ మరియు ఆముదం ఒక్కొక్కటి 5 టేబుల్ స్పూన్లు తీసుకుని బాగా కలపాలి. జుట్టు పొడవు మీద దీన్ని వర్తించండి. 20 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

రోజ్మేరీ ఆయిల్ మరియు గ్లిజరిన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది సహజమైన మార్గం. 2 కప్పుల నీటిని తీసుకోండి, కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మరియు 2 టీస్పూన్ల గ్లిజరిన్ జోడించండి. స్ప్రిట్జర్ బాటిల్‌లోకి మార్చండి మరియు దానిని తలపై పూయండి. వెడల్పాటి పంటి దువ్వెనతో జుట్టును దువ్వండి. షాంపూ ఉపయోగించకుండా ఒక గంట తర్వాత మీ జుట్టును కడగాలి. జుట్టు పెరుగుదలను వేగవంతం చేయడానికి వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేయండి.

గ్లిజరిన్, తేనె, గుడ్డు, ఆముదం, కొబ్బరి నూనె మరియు ఆలివ్ ఆయిల్ మాస్క్ డ్రై మరియు డ్యామేజ్డ్ హెయిర్‌కి ఇది పోషకమైన హెయిర్ మాస్క్. 2 టేబుల్ స్పూన్ల ఆముదం, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ గ్లిజరిన్, 1 గుడ్డు మరియు 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి తలకు మరియు జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను బాగా కడగాలి.

# యాపిల్ సైడర్ వెనిగర్ తాగుతున్నారా..



యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. అయితే, దీనిని తీసుకోవడం వల్ల జంతువులు, మనుషులల్లో ఎన్నో ఎఫెక్ట్స్ ఉంటాయి.

యాంటి మైక్రోబియల్ బెనిఫిట్స్..

చాలా రోజుల నుండి ACV దాని యాంటీ మైక్రోబయల్ లక్షణాల కోసం వాడతారు. అయితే ఇటీవలి అధ్యయనాలు ఈకోలి వంటి బ్యాక్టీరియాను తగ్గించడంలో ప్రభావాన్ని చూపిస్తాయి. అయినప్పటికీ అంటువ్యాధులను తగ్గించడంలో ఇదొక్కటే పరిష్కారం కాదని కూడా అధ్యయనం చెబుతోంది.

**బరువు తగ్గతారా..**

ACV బరువు తగ్గిస్తుందని ఎక్కడ నిర్ధారణ కాలేదు. కానీ, కొన్ని అధ్యయనాలు ACV గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, లిపోలిసిస్ పెరుగుదల అంటే కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావిం చేస్తాయి. అయినప్పటికీ ఆహారం, వ్యాయామం లేకుండా ACV మాత్రమే తీసుకుంటే లాభం లేదు.

ACV నష్టాలు..

ACVలో అధికంగా ఆమ్లత్వం ఉంటుంది. ఈ కారనంగా గర్భిణీ, పాలిచ్చే తల్లులకి అంత మంచిది కాదు. దంతాలలో ఉండే ఎనామెల్‌కి అస్సలు మంచిది కాదు. దీనిని తీసుకున్న తర్వాత దంతాల ఎనామెల్‌కి నష్టం జరిగిందని ఎలుకల్లో చేసిన అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ.. మనుషులపై చేసిన ఏ పరిశోధన నిరూపించలేదు. ACVని డైరెక్ట్‌గా ఎప్పుడు తీసుకోకూడదు. ఓ గ్లాస్ నీటిలో కొద్ది పరిమాణంలో కలిపి దానిని మాత్రమే తాగాలి.

**జీర్ణ సమస్యలు..**

కొద్ది మందికి ACV తీసుకోవడం వల్ల అజీర్ణ సమస్యలు కారణమవుతుంది. వారికి వికారంగా అనిపిస్తుంది. అందుకే తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తీసుకోవాలంటే..**

ACVలో ఎక్కువగా ఆమ్లత్వం ఉంటుంది. కానీ, దీని వల్ల కొంతమందికి ఇబ్బంది కలుగుతుంది. అయితే నీటిలో కలిపి తాగితేనే మంచిది.

1 స్పూన్ ఫుల్ ACVని ఓ గ్లాసు నీటిలో కలపండి. భోజనానికి 15 నుంచి 20 నిమిషాల ముందు దీనిని తాగడం మంచిది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు?



జొన్న రొట్టెలు ఆరోగ్యానికి మంచివంటారు. మన భారతదేశంలో జొన్నలను బాగానే పండిస్తుంటారు. గతంలో కంటే ఈ మధ్య కాలంలో జొన్న రొట్టెలను తినేవారి సంఖ్య పెరిగిపోయింది. ఎందుకంటే జొన్నల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చపాతీ మాత్రమే తినేవాళ్లు ఇప్పుడు జొన్న రొట్టెలను తినేందుకు ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం అనే చెప్పాలి. జొన్న రొట్టెల వల్ల ఎముక బలంగా ఉంటాయి. జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జొన్నల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దాని వల్ల గుండె జబ్బులు రాకుండా స్ట్రోక్ రాకుండా ఉంటాయి. అందుకు క్రమం తప్పకుండా జొన్న రొట్టెలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**జొన్నరొట్టెలతో ప్రయోజనాలు:**

జొన్నల్లో గ్లూటెన్ ఉండదు.

ఫైబర్ అధికంగా ఉంటుంది.

రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే గుణం ఉంది.

జొన్నల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది.

ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 వంటివి ఉండటం వల్ల ఎముకలకు ఎంతో బలం.

బరువు తగ్గాలనుకునేవారికి జొన్నలు ఎంతో ఉపయోగకరం.

మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

జొన్న రొట్టె గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది.

రక్త ప్రసరణ మెరుగు పడుతుంది.

జొన్నల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉండే విధంగా చేస్తుంది. అలాగే రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత నుంచి బయటపడవచ్చు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్..**

జొన్నలతో డయాబెటిస్ ఉన్నవాళ్లకు షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జొన్న రొట్టె డయాబెటిస్ వాళ్లకు ఎంతో మేలు చేస్తుంది. జొన్నల్లో ప్రొటీన్స్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటు గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

## విద్యార్థులకు విజ్ఞానం

41. భారతదేశంలోని పెద్ద ద్వీపకల్ప పీఠభూమిలో భాగం కాని రాష్ట్రం ఏది? - మధ్యప్రదేశ్
42. ఖైబర్ పాస్ ఎక్కడ ఉంది? - ఆఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్ మధ్య
43. ద్వీపకల్ప పీఠభూమి నుండి ఏ నది రాదు? - యమునా నది
44. గంగానది ఒడ్డున ఉన్న నగరం ఏది? - కాన్పూర్
45. భారతదేశం లౌకిక దేశం. దీని అర్థం - భారతదేశానికి ఏ రాష్ట్ర స్థాయిలో మతం లేదు.
46. నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎక్కడ ఉంది? - డెహ్రాడూన్
47. "రామకృష్ణ మిషన్" ను ఎవరు స్థాపించారు? - స్వామి వివేకానంద
48. భారతీయ ప్రామాణిక సమయం ఆధారంగా? - 82.5° తూర్పు రేఖాంశం
49. భారతదేశంలోని తూర్పు భాగంలో ఏ రాష్ట్రం ఉంది? - అరుణాచల్ ప్రదేశ్
50. హిమాలయ శ్రేణులలో నాథులా పాస్ మీదుగా ఏ దేశం ఉంది? - చైనా
51. ఇటీవల విడుదల చేసిన SIPRI ఇయర్‌బుక్-2023 ప్రకారం, అత్యధిక సంఖ్యలో అణ్వాయుధాలను కలిగి ఉన్న దేశం ఏది? -యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
52. WHO యొక్క 'హెల్త్ ఫర్ ఆల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ఇటీవల ఏ భారతీయ డాక్యుమెంటరీ అవార్డును గెలుచుకుంది? -వాతావరణ మార్పు హింసాత్మకంగా మారినప్పుడు
53. గ్రీన్‌పీస్ ఇండియా 'స్పేర్ ది ఎయిర్' పేరుతో ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం, భారతదేశంలో అత్యంత కలుషిత నగరం ఏది? - బెంగళూరు
54. భారతదేశం మరియు న్యూజిలాండ్ మధ్య పరిశ్రమ సంఘాల మొదటి రౌండ్ టేబుల్ ఉమ్మడి సమావేశం ఇటీవల ఎక్కడ నిర్వహించబడింది? -న్యూఢిల్లీ
55. భారతదేశపు మొట్టమొదటి డైమిథైల్ ఈథర్ ఇంధనంతో నడిచే ట్రాక్టర్‌ను ఇటీవల ఎవరు తయారు చేశారు? - ఐఐటి కాన్పూర్
56. ఇటీవల BSF డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు? - నితిన్ అగర్వాల్
57. 'ఇండియాస్ మెటబాలిక్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ హెల్త్ రిపోర్ట్'ని ఇటీవల ఎవరు విడుదల చేశారు? - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్
58. భారత సైన్యం ఇటీవల ఏ దేశంతో కలిసి సంయుక్త సైనిక వ్యాయామం "ఎకువెరిన్" ప్రారంభించింది? -మాల్దీవులు
59. MyGovIndia డేటా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల ర్యాంకింగ్‌లో ఏ దేశం అగ్రస్థానంలో ఉంది? -భారతదేశం
60. FIFA U20 ప్రపంచ కప్ 2023 రన్నరప్ జట్టు ఏది? - ఇటలీ

## ఆరోగ్యవతమైన సమాజాన్ని నిర్మిద్దాం



శ్రీకాకుళం: చిన్న వయసులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకుంటూ, దానికి క్రమశిక్షణ తోడైతే మంచి క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతలు సాధిస్తారని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒలింపిక్ డే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఓబిఎస్ వద్దనున్న పొట్టి శ్రీరాములు జంక్షన్ నుంచి శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియం వరకు ఈ ప్రత్యేక పరుగు సాగింది. అనంతరం స్టేడియం అవరణలో జరిగిన క్రీడాకారులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ ఒక గంట క్రీడలకు కేటాయిస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు దోహదం కాగలమని చెప్పారు. క్రీడలకు తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఎం.వి.పద్మావతి, ఒలింపిక్ అసోసియేషన్ పూర్వ కార్యదర్శి పి.సుందరరావు, ప్రస్తుత కార్యదర్శి ఎం.సాంబమూర్తి,సెట్ శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.వి.ప్రసాదరావు,జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్, ఉపాధ్యక్షులు శిమ్మ రాజశేఖర్, చిట్టి నాగభూషణం, మధు సుధనరావు,సహాయ కార్యదర్శి కొమర భాస్కర రావు,కోశాధికారి వై.పోలి నాయుడు,పి.ఈ.టి అసోసియేషన్ అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కౌగుంట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న కిట్లు పంపిణి



రావికమతం, (విశాఖ సమాచారమ్): విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పేద ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని దాసరి సూర్యకుమారి వరహాలు అన్నారు. ఈ సందర్భంగా కవగుంట ప్రాథమికోన్నత పాఠశాల నందు జగనన్న కిట్టులను సర్పంచు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుచి ప్రతి ఏడాది విద్యార్థులకు అవసరమైన అచ్చు పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు, షూ, సాక్షులు, యూనిఫామ్ బట్టలు, మొదలగు కిట్టును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే విద్యార్థులకు ప్రతి ఏడాది ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు జగనన్న అమ్మఒడి ద్వారా 15 వేల రూపాయలు విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ టాబ్ లను అందించడం జరుగుతుందన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన పోషక ఆహారాన్ని విద్యార్థులకు అందించడంతోపాటు, జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి, పథకాలతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు .వీటిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సందర్భంగా చైర్మన్ నాయుడు బాబు మాట్లాడుతూ పాఠశాలలో పూర్తిస్థాయి టీచింగ్ స్టాఫ్ ఉన్న కారణంగా క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించే దిశగా సిబ్బంది పని చయడం జరుగుతుందన్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే ఉదయం ,సాయంత్రం ఇంటి వద్ద పుస్తకాలు తీసి చదివించే బాధ్యతను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్ భరణికాన మహాలక్ష్మమ్మ, వైస్ చైర్మన్ పైడితల్లమ్మ, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి ,స్కూల్ కమిటీ డైరెక్టర్లు పచ్చి కోర రాము , కొప్పాక చిన రాము తదితరులు పాల్గొన్నారు.

## చిరు-పవన్‌లపై టీడీపీ నేత కీలక వ్యాఖ్యలు!



ఏపీలో టీడీపీ - జనసేనల పొత్తు రాజకీయాలపై ఇప్పట్లో అధికారికంగా క్లారిటీ వచ్చేలా లేదు. ఒకపక్క పవన్ పొత్తుల కోసం ప్రయత్నిస్తున్నట్లు చెబుతుంటే... మరోపక్క పవన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు టీడీపీ సీనియర్ నేత. గతంలో రెండు సార్లు టీడీపీ ఓడిపోవడానికి చిరంజీవి - పవన్ కల్యాణ్ లే కారణం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

అవును... చిరంజీవి పవన్ కళ్యాణ్ వల్లే గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయామని మాజీమంత్రి టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్కు గ్యారంటీ చైతన్యరథం పేరుతో టీడీపీ నాయకులు చేపట్టిన ఉత్తరాంధ్ర బస్సుయాత్ర సందర్భంగా... పాయకరావుపేటలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో బండారు సత్యనారాయణమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా మైకందుకున్న ఆయన... 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ వల్ల 2019లో పవన్కళ్యాణ్ పెట్టిన జనసేన పార్టీ వల్ల రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయిందని చెప్పుకొచ్చారు.

ఈ రెండు పార్టీల వల్ల తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరు గెలవరు ఎదుటివాళ్లను గెలవనివ్వరంటూ వ్యాఖ్యానించడం గమనార్హం.

ఇలా చిరు పవన్ లను ఉద్దేశించి టీడీపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అనంతరం... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు... తెలిసో తెలీకో ప్రజలు ఒక అవకాశం ఇస్తే జగన్ అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

పాదయాత్ర సందర్భంగా అనేక హామీలు గుప్పించి... అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మోసం చేశాడని తెలిపారు. ఈ క్రమంలో మైకందుకున్న అయ్యన్నపాత్రుడు తన సహజశైలిలోనే స్పందించారు. అధికార పార్టీకి కొమ్ముకాసిన పోలీసులెవ్వరినీ వదిలే ప్రసక్తి లేదని ఒక్కొక్కడి సంగతి తేలుస్తామని చెప్పుకొచ్చారు.

## సికింద్రాబాద్, విశాఖపట్నం, తిరుపతివారికి ముఖ్య గమనిక



దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సెలవులు ముగుస్తుండటంతో రద్దీ పెరుగుతుందనే ఉద్దేశంతో ఇప్పటికే నడుస్తున్న కొన్ని ప్రత్యేక రైళ్లను అధికారులు పొడిగించారు. విశాఖపట్నం-సికింద్రాబాద్, విశాఖపట్నం-మహబూబ్‌నగర్, విశాఖపట్నం-తిరుపతి, భువనేశ్వర్-తిరుపతి మార్గాల్లో ఇవి నడవనున్నాయి. వాటి టైమింగ్స్, ఆగే స్టేషన్ల వివరాలు తెలుసుకుందాం.

విశాఖపట్నం-సికింద్రాబాద్ వీక్లీ స్పెషల్ ట్రైన్

నెంబర్ 08579 విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు. జులై 5 నుంచి జులై 26 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం రాత్రి 7.00 గంటలకు వైజాగ్ లో బయలుదేరి తర్వాతరోజు ఉదయం 9.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

సికింద్రాబాద్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ ట్రైన్

నెంబర్ 08580 సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు. జులై 6వ తేదీ నుంచి 27వ తేదీ వరకు పొడిగించారు. ప్రతి గురువారం రాత్రి 7.40 గంటలకు సికింద్రాబాద్ లో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 9.15 గంటలకు విశాఖ చేరుకుంటుంది. నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతాయి.

విశాఖపట్నం-మహబూబ్‌నగర్ వీక్లీ స్పెషల్ ట్రైన్

నెంబర్ 08585 విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వరకు. జులై 4 నుంచి జులై 25 వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం సాయంత్రం 5.35 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి తర్వాత రోజు ఉదయం 10.30 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుంటుంది.

మహబ్‌నగర్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ ట్రైన్

నెంబర్ 08586 మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం వరకు. జులై 5 నుంచి జులై 26వ తేదీ వరకు పొడిగించారు. ప్రతి బుధవారం సాయంత్రం 6.20 గంటలకు మహబూబ్‌నగర్‌లో బయల్దేరి తర్వాతరోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. దువ్వాడ, అన్నవరం సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లె, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్లలో ఆగుతాయి.

విశాఖపట్నం-తిరుపతి వీక్లీ స్పెషల్ ట్రైన్ నెంబర్ 08583 విశాఖపట్నం నుంచి తిరుపతి వరకు. జులై 3 నుంచి జులై 31 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం రాత్రి 7.00 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి తర్వాతరోజు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుపతి-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ ట్రైన్ నెంబర్ 08584 తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు. జులై 4 నుంచి ఆగస్ట్ 1వ తేదీ వరకు పొడిగించారు. ప్రతి మంగళవారం రాత్రి 9.55 గంటలకు తిరుపతిలో బయల్దేరి తర్వాతరోజు ఉదయం 10.15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు , గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయి.

భువనేశ్వర్-తిరుపతి వీక్లీ స్పెషల్ ట్రైన్ నెంబర్ 02809 భువనేశ్వర్ నుంచి తిరుపతి వరకు. జులై 1 నుంచి జులై 29 వరకు పొడిగించారు. ప్రతి శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు భువనేశ్వర్‌లో బయల్దేరి తర్వాత రోజు ఉదయం 10.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుపతి-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్ ట్రైన్ నెంబర్ 02810 తిరుపతి నుంచి భువనేశ్వర్ వరకు. జులై 2 నుంచి జులై 30 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం రాత్రి 8.15 గంటలకు తిరుపతిలో బయల్దేరి తర్వాతరోజు సాయంత్రం 5.25 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఖుర్దారోడ్, బలుగాన్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, గుడ్డూరు, నెల్లూరు, గూడూరు రేణిగుంట రైల్వే స్టేషన్లలో ఆగుతాయి.

## శ్రీవారి అనుగ్రహంతో కౌశిక్ క్షేమం

### గాయపడిన బాలుడిని పరామర్శించిన టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి



తిరుమల శ్రీవారి అనుగ్రహం వల్లే అలిపిరి నడక మార్గంలో చిరుత దాడి నుండి బాలుడు కౌశిక్ క్షేమంగా బయట పడ్డాడని టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి అన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఐసియులో చికిత్స పొందుతున్న బాలుడిని శుక్రవారం చైర్మన్ పరామర్శించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భక్తులు గురువారం రాత్రి అలిపిరి నడక మార్గంలో శ్రీవారి దర్శనార్థం నడిచి వెళ్తుండగా చిరుత 3 సంవత్సరాల కౌశిక్ ను గాయపరిచి తీసుకువెళ్లిందన్నారు. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వర స్వామివారు బాలుడి ప్రాణాలు కాపాడారని చెప్పారు. బాలుడికి ఎలాంటి ప్రమాదం లేదని, క్షేమంగా ఉన్నాడని మరింత మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శ్రీవారి మెట్టు, అలిపిరి నడక మార్గాల్లో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా రెండు వైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . రాత్రి పూట రెండు నడక మార్గాల్లో భక్తులను నిలిపి వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని వివరించారు.

ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గిరి ప్రదర్శన ఏర్పాట్లు పరిశీలన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తదితరులు పరిశీలించారు. జూలై 2వ తేదీన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదర్శనకు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చర్యలు తీసుకోవడం, గిరి ప్రదర్శనకు రాష్ట్ర నలుమూల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి వచ్చే లక్షలాదిమంది భక్తుల కొరకు చేపట్టబోయే ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యంగా రోడ్లు, విద్యుత్తు ద్వీపాలు, తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, జోడుగుల్లపాలెంలో మహిళలు స్నానం చేసేందుకు ఏర్పాట్లతో పాటు బట్టలు మార్చుకునేందుకు టెంట్ లు ఏర్పాటు చేసే ప్రదేశాలు మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల సమన్వయతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గిరి ప్రదర్శన విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఈవో భ్రమరాంబ, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాని ఇంజనీరు రవికృష్ణరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జివిఎంసి అధికారులు, భీమిలి ఆర్డిఓ, పోలీస్ యంత్రాంగం, రెవిన్యూ అధికారులు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీలో త్వరలో ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీ-యోగీ కీలక ఆదేశం



కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద అర్హులైన వారికి యూపీలో ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ మొదలుపెట్టాలని సీఎం యోగీ ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతీ కుటుంబానికి రూ.5 లక్షల మేర హెల్త్ కవరేజ్ లభించే ఈ కార్డుల్ని సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందించేందుకు వీలుగా యోగీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా చేపట్టాలన్నారు. అనారోగ్య చికిత్సకు డబ్బు అడ్డంకిగా మారకూడదన్నారు.

ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వార్షిక ఆరోగ్య కవరేజీని అందిస్తుంది. ఇందుకోసం లబ్ధిదారులందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తున్నారు. గోరఖ్‌నాథ్ ఆలయంలోని మహంత్ దిగ్విజయ్‌నాథ్ స్మృతి భవన్ బయట జనతా దర్శన్ నిర్వహించిన సీఎం యోగీ.. ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి అవసరమైతే ముఖ్యమంత్రి విచక్షణా నిధి నుండి అదనపు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు.

ప్రజారోగ్యం మన బాధ్యత కాబట్టి ఎవరి వైద్యంలోనూ డబ్బు అడ్డంకి కాకూడదని, ఆయుష్మాన్ కార్డులు అందని వారికి వైద్య కళాశాలలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలని యోగీ ఆదేశించారు. అవసరమైతే ఉన్నత ఆరోగ్య కేంద్రాలలో చికిత్స కోసం అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. తద్వారా వీలైనంత త్వరగా వారి చికిత్స కోసం ముఖ్యమంత్రి విచక్షణా నిధి నుండి నిధులు విడుదల చేస్తామన్నారు.

ప్రాధాన్యతా ప్రాతిపదికన అర్హులైన వారి కోసం ఆయుష్మాన్ పబ్లిక్ భారత్ కార్డులను సిద్ధం చేయాలని అధికారులను యోగీ ఆదేశించారు. పోలీస్, రెవెన్యూకి సంబంధించిన ఫిర్యాదులపై స్పందించిన యూపీ ముఖ్యమంత్రి అధికారులు జిల్లా స్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే వారి సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు. పూర్తి నిబద్ధత, పారదర్శకతతో ప్రతి వ్యక్తి సమస్యకు న్యాయమైన పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు.

## 7,8,9 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం




నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండలం వేములపూడి ఏపి మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతులలో మిగులు సీట్లకు రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తి గల తల్లిదండ్రులు ఏపి మోడల్ స్కూల్ వేములపూడిలో ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఏపి మోడల్ స్కూల్ వేములపూడి ప్రధానోపాధ్యాయులవారిని సంప్రదించాలని కోరారు.

# గల్లంతైన వెంటనే సబ్ మెరైన్ పేలిపోయింది



అట్లాంటిక్ సముద్రంలో గల్లంతైన మినీ సబ్ మెరైన్ కథ విషాదంగా ముగిసిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదానికి సంబంధంచి అమెరికా ఓ కీలక విషయం బయటప పెట్టింది. ఆదివారం రాడర్ తో మినీ సబ్ మెరైన్ కమ్యూకేషన్ కోల్పోయిన వెంటనే అది పేలిపోయినట్లు.. అందుకు సంబంధించి శబ్దాలు వచ్చినట్లు వెల్లడించింది. యూఎస్ నేవీ వినియోగించే సిక్రెట్ శబ్ద పర్యవేక్షణ వ్యవస్థ ఈ శబ్దాలను గుర్తించినట్లు పేర్కొంది.

సీక్రెట్ US నావికాదళం నీటి అడుగున మైక్రోఫోన్‌లు ద్వారా ఆదివారం టైటాన్ సబ్ పేలుడును గుర్తించిందని ఓ అధికారి తెలిపారు. సబ్ మెరైన్ తప్పిపోయన వెంటనే పేలుడు శబ్దాలు వచ్చినట్లు వివరించారు. టైటానిక్ షిప్ శిథిలాల నుంచి 500 మీటర్ల దూరంలో ఈ పేలుడు శబ్దాలు వచ్చినట్లు చెప్పారు. సబ్ మెరైన్ అదృశ్యమైన వెంటనే ఈ సౌండ్ వచ్చినట్లు పేర్కొన్నారు. యూఎస్ నేవీ వినియోగించే సిక్రెట్ శబ్ద పర్యవేక్షణ వ్యవస్థశత్రు జలాంతర్గాములను పర్యవేక్షించడానికి ఉపయోగిస్తామన్నారు.

జాతీయ భద్రతా సమస్యల కారణంగా దీనిని బయటకు చెప్పలేదన్నారు. అయితే ఈ విషయాన్ని గాలింపు చేపట్టిన అమెరికా కోస్ట్ గాడ్ కు చెప్పామని తెలిపారు. "U.S. నావికాదళం అకౌస్టిక్ డేటా విశ్లేషణను నిర్వహించింది. సబ్ మెరైన్ కమ్యూనికేషన్‌లు కోల్పోయినప్పుడు టైటాన్ సబ్‌మెర్సిబుల్ పనిచేస్తున్న సాధారణ పరిసరాల్లో పేలుడు లేదా పేలుడుకు అనుగుణంగా ఉండే అసాధారణతను గుర్తించింది" అని ఒక సీనియర్ అధికారి ది వాల్ స్ట్రీట్ జర్నల్‌తో ఒక ప్రకటనలో తెలిపారు.

"ఖచ్చితమైనది కానప్పటికీ, కొనసాగుతున్న శోధన, రెస్క్యూ మిషన్‌లో సహాయం చేయడానికి ఈ సమాచారం వెంటనే ఇన్సిడెంట్ కమాండర్‌తో పంచుకున్నామని" అని వివరించారు. సముద్రంలో గల్లంతైన వారిలో OceanGate Expeditions CEO స్టాక్టన్ రష్, పాకిస్తానీ వ్యాపారవేత్త షాజాదా దావూద్, అతని కుమారుడు సులేమాన్, బ్రిటీష్ బిలియనీర్ హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ సాహసికుడు పాల్-హెన్రీ నార్గోలెట్‌లు ఉన్నారు. వారంతా దాదాపు ప్రాణాలు కోల్పోయినట్లేనని చెబుతున్నారు.

# భారత ప్రధానితో కరచాలనానికి పోటీ పడ్డ అమెరికన్ చట్ట సభ్యులు



అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు భారత ప్రధాని నరేంద్ర మోదీతో కరచాలనం చేసేందుకు పోటీ పడ్డారు. ప్రధాని అమెరికన్ చట్ట సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సభలోకి వస్తున్న క్రమంలో దారి పొడవునా సభ్యులు నించుని మోదీతో చేతులు కలిపారు. ప్రధాని ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరికీ షేక్ హ్యాండ్ ఇచ్చి నవ్వుతూ పలకరించారు. ఏ క్షణంలోనూ ప్రధానిలో ఎనర్జీ తగ్గలేదు.

అనంతరం కాంగ్రెస్ ను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగానికి సభ్యుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. భారతీయ మూలాలు కలిగిన సంతతి అమెరికాలో గణనీయంగా ఉండడం పల్ల ప్రధాని కొనియాడారు. "అమెరికాలో లక్షలాది మంది మూలాలు భారత్ తో ముడిపడి ఉన్నాయి. అందులో కొందరు ఈ సభలో ఆసీనులై ఉన్నారు" అని ప్రధాని పేర్కొన్నారు.

సభాధ్యక్ష స్థానం పక్కనే కూర్చున్న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కమలా హ్యారిస్ సాధించిన గొప్ప విజయాన్ని గుర్తు చేస్తూ.. భారతీయ మూలాలు కలిగి అమెరికా ఉపాధ్యక్ష స్థానాన్ని అలంకరించిన తొలి మహిళగా పేర్కొన్నారు. "సమోసా కాకస్ ఇప్పుడు ఈ సభలో పరిమళిస్తోంది. ఇది ఇంకా వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. భారతీయ వంటల పూర్తి వైవిధ్యాన్ని ఇక్కడకు తీసుకురావాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతీయ మూలాలు కలిగిన అమెరికన్ చట్ట సభల సభ్యుల బృందాన్ని సమోసా కాకస్ అని పిలుస్తుంటారు.

# జూలై ఒకటి నుంచి ఆగస్టు ఒకటి వరకు జగనన్న సురక్ష కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వము అందచేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం పొందని లబ్ధిదారులను గుర్తించి వాటిని అందచేసే జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం ద్వారా మరో అడుగు ముందుకు వెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా వాలంటీర్లు జూన్ 24 నుంచి 30 వరకు ప్రతి ఒక్క ఇంటికి వెళ్ళి జగనన్న సురక్ష కింద డేటా ఎంట్రీ చేసి, అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ తీసుకుని దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తలుపు తట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడుగులు వేసి, మరింత జవాబుదారీతనం ఉండటం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే 99 శాతం మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా, మిగిలి ఉన్న ఒక శాతం వారి కోసం ఆలోచన చేస్తూ రాష్ట్రంలో ఏ ఒక్క అర్హుడు ప్రభుత్వం అందచేస్తున్న డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) నాన్ డిబిటి కింద అందచేస్తున్న పథకాలు అందకుండా ఉండకూడదనే సంకల్పం తో "జగనన్న సురక్ష " కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే ద్వై వార్షిక విధానంలో మిగిలి పోయిన అర్హులకు జూలై, డిసెంబర్ నెలల్లో గుర్తించి ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్ష కింద జిల్లా వ్యాప్తంగా ఉన్న సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు ఇప్పటికే మండల పరిధిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ తో కూడిన అవగాహన కలుగ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జగనన్న సురక్ష సందర్భంలో ఉచితంగా అందించే 11 రకాల సేవలకు సంబంధించి అవగాహన కల్పించడం , ఇంటింటి సర్వే సందర్భంలో డేటా ఎంట్రీ కి చెందిన ఫార్మెట్ లను అందజేసినట్లు తెలియ చేశారు. స్పందన, జగనన్న కు చెబుదాం కింద వొచ్చిన అర్జీలను సంఘటితం చేసి ఇంకా పరిష్కారం కానీ వాటిని జగనన్న సురక్ష కింద చేపట్టడం జరుగుతుందని అన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు ఒకటి వరకు గ్రామ స్థాయి లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇంటింటి సర్వే ద్వారా వచ్చిన అర్జీలను జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంలో ధ్రువపత్రాలు అందచెయ్యడం జరుగుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాట్లు, నిర్వహణ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని, డివిజనల్ స్థాయి లో పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి. వరాహ సత్యవతి, మునిసిపల్ జోనల్ కమిషనర్ సి.వెంకటరమణ, జిల్లా రెవెన్యూ అధికారి. వెంకటరమణ, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి పి.మంజులవాని, శంకరం గ్రామ సర్పంచ్.లక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు చేపట్టిన భవిష్యత్‌కుగ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఈ నెల 24న ఉదయం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం వద్ద నర్సీపట్నం నియోజకవర్గంకు యాత్ర వస్తుందన్నారు. ఈ బస్సు లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంకు చెందిన సీని యర్ నాయకులు వస్తారని, అక్కడ నుంచి రాచపల్లి జంక్షన్ వద్ద గల కామేశ్వరమ్మ అమ్మవారిని దర్శనం అనంతరం ఈ బస్సు యాత్ర నర్సీపట్నం మీదుగా నాతవరం మండలం యర్రవరం చేరుకొని అక్కడ రైతు సదస్సు నిర్వహిస్తారన్నారు. అక్కడ నుంచి సాయంత్రం 4 గంటల నర్సీపట్నం బంగార్రాజు థియేటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభలో ప్రభుత్వ అరాచకాలను వివరించడంతో పాటు మ్యానిఫెస్టోను వివరించడం జరుగుతుందన్నారు. కావున అన్ని మండలంలో గల అన్ని పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అద్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల అనుబంధ కమిటీలు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఈ బస్సు యాత్రను, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్ర వారం మున్సిపాలిటీ మున్సిపాలిటీ 20వ వార్డు కృష్ణాపురం, కల్లెంపూడి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులకు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్య క్షులు ఏకా శివ, మున్సిపాలిటీ జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, మున్సిపల్ కమిషనర్ కనకారావు, అ య్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీని వాసరావు, ముస్లిం సంచార జాతుల డైరె క్టర్ చోటి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించలేమని తేల్చేసింది: కాంగ్రెస్‌కు థ్యాంక్స్ చెప్పిన స్మృతి ఇరానీ



తాము ఒంటరిగా బీజేపీని ఓడించలేమని గ్రహించిన కాంగ్రెస్, ఇతర పార్టీలను కలుపుకుంటోందని, అయినప్పటికీ తామే విజయం సాధిస్తామని, ఒంటరిగా ఓడించలేమనే విషయాన్ని ఈ సమావేశం ద్వారా బాహాటంగా వెల్లడించినందుకు కాంగ్రెస్ పార్టీకి కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ధన్యవాదాలు తెలిపారు. పాట్నాలో విపక్షాల భేటీ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య హననాన్ని చూసిన నేతలు ఇప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలో కలిసి రావడం చాలా విచిత్రంగా ఉందన్నారు. మేం ఒంటరిగా బీజేపీని ఓడించలేమని వారు ఈ సమావేశం ద్వారా వెల్లడిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని బాహాటంగా తెలిపినందుకు కాంగ్రెస్ కు ధన్యవాదాలు అన్నారు.

బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కు ఇతర పార్టీల అవసరం ఉందని, కానీ అందరూ కలిసినా తమదే గెలుపు అన్నారు. 1984లో సిక్కుల ఊచకోత, 1975లో ఎమర్జెన్సీ వంటివి కాంగ్రెస్ ప్రేమకు నిదర్శనమా? అని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నరేంద్ర మోదీని ఓడించడం సాధ్యం కాదని కాంగ్రెస్ అంగీకరించిందన్నారు. ప్రతిపక్షాలు ఏకం కావడం వల్ల మోదీ ముందు తమ సామర్థ్యం విఫలమైందని వారు దేశానికి సంకేతాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మోదీ హయాంలో అధికారం రాజభవనం నుండి ప్రజల వద్దకు చేరుకుందని, అందుకే ఎమర్జెన్సీ సమయంలో కటకటాల వెనక్కి వెళ్లినవారు ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరుతున్నారన్నారు.

బీహార్ సీఎం నితీష్ కుమార్ పై స్మృతి ఇరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగల్‌పూర్ లో ఇటీవల వంతెన కూలిపోవడాన్ని గుర్తు చేస్తూ ఒక వంతెనను నిర్మించలేనివారు ప్రజాస్వామ్య వంతెనను ఎలా తీసుకు వస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో కలిసి రాలేనివారు ఇప్పుడు బ్లాక్ మెయిల్ మార్గాన్ని అవలంబిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

కాగా, విపక్షాల భేటీకి ముందు పాట్నా కార్యకర్తల సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై స్మృతి నిప్పులు చెరిగారు. 2024లో ప్రతిపక్షాల కూటమి ఐక్యంగా బీజేపీని ఓడించబోతోందని, బీజేపీ భారత్ ను విభజించి, ద్వేషం నింపుతోందని రాహుల్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కూడా స్మృతి విమర్శలు గుప్పించారు.

**రవిశంకర ప్రసాద్ విమర్శలు**

2024 సార్వత్రిక ఎన్నికల నిమిత్తం పాట్నాలో నితీష్ కుమార్ ఒక వివాహ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారని, అక్కడ పెళ్లి కుమారుడు ఎవరో చెప్పాలని ప్రధాని అభ్యర్థిని ఉద్దేశించి బీజేపీ నేత రవిశంకర ప్రసాద్ అన్నారు. అక్కడ ప్రతి ఒక్కరు తమను తాము అభ్యర్థులుగానే భావిస్తున్నారన్నారు. విపక్ష నేతలకు ఒకరి మీద మరొకరికి ఇష్టం లేకపోయినప్పటికీ ప్రజలు మాత్రం తమను ఇష్టపడాలని కోరుకుంటున్నారన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** దేశం గర్వించ దగ్గ గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగరావు అన్నారు. గాజువాక పాత కర్ణవాని బీజేపీ కార్యాలయం లో పార్టీ నాయకులు తో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్ణం రెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ 1901 జులై 6 వ తేదీన జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతల లో ముఖ్యుడు అని 1951 సవంత్సర%శీ% లో జనసంఘ్ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ జాతీయ వాదన్ని ప్రగాఢ%శీ%గా విశ్వాసించారు అన్నారు.అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం లో పరిశ్రమల శాఖ మంత్రి గా పనిచేసి వారి విధి, విధానాలు నచ్చక జనసంఘ్ పార్టీ ని స్థాపించి ఆయన మరణించేంత వరకు ఆ పార్టీ అధ్యక్షునిగా కొనసాగారు అని దేశం లో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదు అని సంకల్పించి న గొప్ప నేత అని కాశ్మీర్ లో ఆర్టికల్ 370 కి వ్యతిరేకం గా నిరాహార్ దీక్ష కూడా చేపట్టారు అన్నారు.

అప్పుడు ఆయన స్థాపించిన జనసంఘ్ పార్టీ నే తరువాత జనతా పార్టీ గా, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ గా ఆవిర్భవించి దేశంలో అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ గా ఆవిర్భవించింది అన్నారు.ఈ కార్యక్రమం లో శశిధరన్ పిల్లే, బాట శ్రీను, గుటూరు శంకరావు,నాగేశ్వరావు, పేర్ల అప్పారావు, అమ్మ భాస్కర్, అయ్యల నాయుడు,సోమశేఖర్,జీలకర్ర రమణా, సాలపు నూకరాజు, నాయుడు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పేడాడ రమణికుమారి చేతుల మీదుగా 50వార్డు,51వార్డు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖపట్నం మాధవధార 48 బస్ స్టాప్ వద్ద గిరిప్రదక్షిణ రోడ్డులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం 51వార్డు కళింగ నగర్ ఈస్ట్ పార్క్ దగ్గర రోడ్డులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నగరమేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనానికి ముద్రగడ ఓపెన్ ఛాలెంజ్



ఓ వైపు లెటర్ వివాదం కొనసాగుతూ ఉండగానే.. ముద్రగడ పద్మనాభం మరోసారి పవన్ కు మూడు పేజీల లెటర్ ను రాశారు. పవన్ కు ఎక్కడ నుంచి పోటీచేయాలో చెబుతూ ఛాలెంజ్ ను విసిరారు. దీంతో నిప్పు మీద ఉప్పు వేసిన చందంగా జనసేన నేతలు ముద్రగడ పద్మనాభంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేస్తోన్న వారాహి యాత్రలో భాగంగా కాకినాడలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్ పై చేసిన కామెంట్స్ ఓ రేంజ్ లో కాకరేపుతున్నాయి. ఇప్పటికే ముద్రగడ పద్మనాభం జనసేనానికి రాసిన లెటర్ పై జనసేన నేతలు, పార్టీ శ్రేణులు విరుచుకుపడుతూనే ఉన్నారు. ఈ వివాదం కొనసాగుతూ ఉండగానే.. ముద్రగడ పద్మనాభం మరోసారి పవన్ కు మూడు పేజీల లెటర్ ను రాశారు. పవన్ కు ఎక్కడ నుంచి పోటీచేయాలో చెబుతూ ఛాలెంజ్ ను విసిరారు. దీంతో నిప్పు మీద ఉప్పు వేసిన చందంగా జనసేన నేతలు ముద్రగడ పద్మనాభంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నరసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ జగన్నాథుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా స్థానిక ఇంద్రధ్యుమ్న హాలులో కొలువైన శ్రీ జగన్నాథ స్వామి శుక్రవారం నరసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సుభద్ర బలబద్ర జగన్నాథ స్వామివారి నవరాత్రి ఉత్సవాలు స్థానిక గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్రద్యుమ్న హాల్లో ఘనంగా జరుగుతున్నాయి. సుభద్ర బలబద్ర సమేత జగన్నాథుని కి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతిరోజు ఆలయ నిర్వహకులు ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ డి.మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పేట నియోజకవర్గం ను అభివృద్ధి చేయండి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా లో నే అత్యంత వెనుకబడి ఉన్న పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం పై పోరుబాట పట్టాలని ఈరోజు నక్కపల్లిలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో నిర్ణయించడం జరిగింది. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి, నక్కపల్లి లో గల ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు నిర్మించి, పూర్తిస్థాయిలో లెక్చరర్స్ ను నియమించాలి, ఎస్. రాయవరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి, నక్కపల్లి మండలంలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలి, ఎస్ రాయవరం మండలం బంగారమ్మపాలెం ఎన్ఏఓబి నిర్వాశితులకు ప్యాకేజీ ఇవ్వాలి, తాండవ, వరాహ నదులకు ఇరువైపులా పటిష్టమైన గట్లు నిర్మించాలి, మూసివేసిన తాండవ, ఏటుకొప్పాక షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి నడిపించాలి. అడ్డు రోడ్లో ప్రభుత్వం ఆర్టీసీ కాంప్లెక్స్,సులాబ్ కాంప్లెక్స్ నిర్మించాలి, పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టాలి, రోడ్డు కు ఇరు వైపులా ఉన్న చిల్లర వర్తకులకు 2016 స్ట్రీట్ వెండర్స్ యాక్టు ప్రకారం ఉపాధి కల్పించాలి,పోడు భూముల సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి, అణుకు,అల్లు మియ్యపాలెం, కోదండ రామపురం గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలి, ఉద్దండ పురం వద్ద గల మెగా వాటర్ ప్రాజెక్టు పూర్తి చేసి గ్రామాలలో ఇంటింటికి రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీ కొత్త పైపులైనుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి భవిష్యత్తులో పైపులైన్ వేసుకోవడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు,పాయకరావుపేట మండలం పాల్మన్ పేట నుండి ఎస్. రాయవరం మండలం బంగారమ్మ పాలెం వరకు సముద్ర తీరంలో ప్రతీ 10 కిలోమీటర్లకు ఒక ఫిషింగ్ జెట్టి నిర్మించాలి మత్స్యకారులకు ఉపాధి ని కాపాడాలి. కోటవురట్ల మండలం జల్లూరు, యండపల్లివద్ద, పందూరు వద్ద వరహా నదిపై నిర్మాణం లో ఆగి పోయిన బ్రిడ్జి లను వెంటనే పూర్తి చేయాలని, జాతీయ రహదారిపై గ్రామాల కూడలిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఇలా అనేక సమస్యలు పరిష్కారానికి నియోజకవర్గం ప్రజలు తరుపున పోరాటా లు చేయాలని నిర్ణయించారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సీపీఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు బి.రాము,ఎం.మహేష్ బాబు, జి.రమణ, బి.రమేష్, మనబాల అప్పలరాజు, ఎం.లోవరాజు, ఎం.నానాజీ, ఎం.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రతీఇంటికీ సంక్షేమం..... జగనన్న సురక్ష లక్ష్యం



**విజయనగరం:** అర్హత ఉన్న ప్రతీఇంటికీ సంక్షేమ పథకాలను అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా, అధికార యంత్రాంగం ప్రతీ ఇంటికీ వెళ్లి సమస్యలను తెలుసుకొనే వినూత్నమైన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శుక్రవారం ప్రారంభించారని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో నేటినుంచీ జులై 23 వరకే జరిగే ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటారని, ఎవరైనా అర్హులు సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోయి ఉంటే, వారికి కూడా పథకాలను వర్తింపజేస్తారని తెలిపారు. జగనన్నకు చెబుదాంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సురక్ష కార్యక్రమంలో వారి సమస్యలను, మండల, పురపాలక స్థాయిల్లోని అధికారిక బృందాలు పరిష్కరిస్తాయన్నారు. ఈ బృందాలు జిల్లాలోని సుమారు 4.85లక్షల ఆవాసాలకు వెళ్లి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ స్థాయిలో అందుతున్నాయో వివరించడమే కాకుండా, నాలుగేళ్లలో రాష్ట్రంలో వచ్చిన మార్పులు, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, లబ్ధిదారులకు అందించిన ప్రయోజనాలను తెలియజేస్తారని చెప్పారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే కాకుండా, రేషన్ కార్డుల్లో పేర్లు జత చేయడం, కార్డుల విభజన తదితర కార్యక్రమాలతో పాటు, కుల, ఆదాయ ధృవీకరణ, జనన, మరణ, వివాహ, తదితర పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకే వెళ్లి ఉచితంగా ధృవపత్రాలను అందించనున్నారని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం మండలాల వారీగా ఎంపీడీవో, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో రెండు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున మండల స్థాయి అధికారులు ఉంటారని, మొత్తం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ కార్యక్రమంలో నిమగ్నం అవుతారని తెలిపారు. ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాంపు నిర్వహిస్తున్నారో ముందుగా అందరికీ తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని 536 గ్రామ సచివాయాలు, 96 పట్టణ సచివాలయాలకు ఇప్పటికే షెడ్యూల్‌ను రూపొందించామని, ఆయా గ్రామాల్లో కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు.

**జులై 1 నుంచి ప్రత్యేక క్యాంపులు**

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జులై 1 నుంచి నెల రోజులపాటు గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులలో 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాలను అక్కడికక్కడే జారీ చేస్తారు. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ నెల 24 నుంచి వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వీటిపై అవగాహన కల్పిస్తారు. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తారు. మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి మాత్రం నిర్ణీత చార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసినవారికి ముందుగా టోకెన్లు జారీ చేసి, ఆ తరువాత గ్రామంలో జరిగే క్యాంపులో ధృవపత్రాలను అందజేస్తారు. ఈ సేవల గురించి, తమ గ్రామంలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం షెడ్యూల్ గురించి 1902 హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

**సర్వీసు చార్జీలు లేకుండా అందించే సేవలు**

1) ఆదాయ ధ్రువీకరణ పత్రం 2) డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ 3) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు) 4) మరణ ధ్రువీకరణ పత్రం 5) మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ 6) కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన 7) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 8) ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్ 9) కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ) 10) వివాహ ధ్రువీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో అయితే 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లోపు) 11) ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు.

# జగనన్న సురక్షకు ఏర్పాట్ల నిర్వహణపై అధికారులకు సిబ్బందికి శిక్షణ



**విజయనగరం:** నోరుతెరచి అడగలేని వారికి వారి తలుపుతట్టి మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి అర్హులను జల్లెడపట్టి గుర్తించి ఆయా సంక్షేమ పథకాలను పొందేందుకు అవసరమైన డాక్యుమెంటేషన్ వంటి సహాయ సహకారం అన్నీ ప్రభుత్వ సిబ్బంది, వలంటీర్లు అందించి వారికి మంచి చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. వచ్చే నెలరోజుల్లో జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ, వార్డు స్థాయిలో వుండే వలంటీర్ వరకు ప్రతి ఒక్కరూ అర్హులైన పేదలకు పథకాలు అందించడంలో కృషిచేసి ఈ కార్యక్రమం పూర్తయ్యే నాటికి అర్హులైన ఏ ఒక్కరూ పథకాలు అందలేదనే మాట రాకుండా విజయవంతం చేయాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఆన్ లైన్ వీడియా కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో వివక్షతకు తావులేకుండా పారదర్శకంగా పౌరసేవలు అందిస్తున్నామని సి.ఎం. చెప్పారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో జూలై 1 నుంచి గ్రామ, వార్డు స్థాయిల్లో నిర్వహించే శిబిరాల్లో అన్ని వసతులను కల్పించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇళ్లను సందర్శించేటపుడు ఆయా కుటుంబాలు జగనన్నకు చెబుదాంలో ఇచ్చిన వినతులను కూడా పరిష్కరించాలని చెప్పారు. ఏదైనా కారణంవల్ల ఆ వినతులు వారు కోరుకున్న విధంగా పరిష్కరించడం సాధ్యం కానట్లయితే ఎందువల్ల ఆ వినతిని పరిష్కరించలేకపోతున్నదీ ఆయా అర్జీదారులకు ఆ విషయాన్ని సావధానంగా తెలియజేయాలన్నారు.

**జిల్లాలో ఏర్పాట్లు పూర్తి:** జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టేందుకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారుల నుంచి మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితర అన్ని స్థాయిల్లోని వారికి ఈ కార్యక్రమంపై తగిన శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించామని చెప్పారు. ఒక్కో మండలంలో తహశీల్దార్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో రెండు బృందాలను శిబిరాల నిర్వహణకు ఏర్పాటు చేశామన్నారు. గృహాలను సందర్శించేటపుడు కైవైసి అవసరమైన వారికి అక్కడే పూర్తిచేసి 11 రకాల సేవలపై ప్రశ్నావళి ద్వారా వారి అవసరాలను తెలుసుకొని సేవలు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. పౌరులకు అవసరమైన పలు రకాల ధృవపత్రాలు శిబిరాలు నిర్వహించే రోజే జారీచేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.

ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, రఘురాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్‌లు కోటగట్ల శ్రావణి, ఎం.లయ యాదవ్, వేరే కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన కర్నూలు జెడ్పీ ఛైర్మన్ వై.పాపిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ స్వామీజీ పూర్ణానంద కేసులో కొత్త ట్విస్ట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్వామీజీ పూర్ణానంద కేసు మలుపులు మీద మలుపులు తిరుగుతోంది. అనూహ్యంగా సీన్లోకి వచ్చారు హిందూ పరిషత్ నేతలు. రావడం రావడమే సంచలన ఆరోపణలు చేశారు. బాధితురాలిపైనే అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. బాలిక ఆరోపణల వెనుక పెద్ద కుట్రే ఉందంటున్నారు హిందూ నేతలు. ఇంతకీ, ఆ కుట్ర ఏంటి?. అసలు, ఆ బాలిక వెనుక ఎవరున్నారు? పగలు యోగి-రాత్రి భోగి! పైకి కాషాయ వేషం-లోపల కామకేళి! స్వామీజీల ముసుగులో కొందరు చేస్తోన్న పాడు పనులివి!. విశాఖ స్వామీజీ పూర్ణానంద ఒక్కడే కాదు ఇలాంటివాళ్లెందరో ఉన్నారు!. దొరికితే దొంగ లేదంటే అప్పటివరకూ దొరలే!. ఇది జగమెరిగిన సత్యం!. అయితే, పూర్ణానంద విషయంలో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. పూర్ణానందపై లైంగిక ఆరోపణల వెనుక కుట్ర ఉందంటున్నారు ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి. రామానంద జ్ఞానానంద ఆశ్రమ భూముల్ని కొట్టేసేందుకు కొందరు పన్నిన వ్యూహం అంటున్నారు ఆయన. గతంలో కూడా మఠం భూముల్ని కొట్టేసే ప్రయత్నం చేశారని, అందులో భాగంగానే పూర్ణానందపై లైంగిక ఆరోపణలు చేసి ఉండొచ్చనే అనుమానం వ్యక్తంచేశారు. ఎలాంటి కుట్ర లేకపోతే తమను ఆశ్రమంలోకి పోలీసులు ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నిస్తున్నారు శ్రీనివాసానంద సరస్వతి. రామానంద జ్ఞానానంద ఆశ్రమానికి 6 ఎకరాలకు పైగా స్థలముంది. ఇదిప్పుడు కోట్ల రూపాయలు పలుకుతోంది. ఈ అస్తులపై కొన్నేళ్లుగా వివాదం కూడా నడుస్తోంది. అయితే, 2012లో పూర్ణానందపై రేప్ కేసు నమోదుకావడంతో ఆశ్రమం అనేకమార్లు వివాదాస్పదమైంది. ఇప్పుడు ఓ బాలిక ఆశ్రమం నుంచి పారిపోవడం, ఆ తర్వాత లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడంపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు హిందూ, బీజేపీ నేతలు.

రామానంద జ్ఞానానంద ఆశ్రమం భూముల విలువ వెయ్యి కోట్ల రూపాయలపైనే ఉందంటున్నారు ఏపీ సాధు పరిషత్. ఆ భూముల్ని కొట్టేయడానికే ఈ తప్పుడు కేసులనేది ఆరోపణ. ఆశ్రమ పరిరక్షణ బాధ్యతల్ని తీసుకోవడానికి రెడీ అవుతోన్న ఏపీ సాధు పరిషత్, పొలిటికల్ లీడర్స్ టార్గెట్‌గా సంచలన ఆరోపణలే చేస్తోంది. అయితే, స్వామీజీ లైంగిక వేధింపులపై ప్రాథమిక ఆధారాలు సేకరించారు పోలీసులు. మరి, పూర్ణానంద కేసులో నిజంగానే కుట్ర ఉందా?. ఆశ్రమ భూముల్ని కొట్టేసే ప్రయత్నం జరుగుతోందా?. ఎవరి ఆరోపణల్లో నిజముంది? ఇది తేల్చాల్సింది మాత్రం పోలీసులే!

# కారుణ్య నియామకాలు జరిపి హోంగార్డు కుటుంబాలను ఆదుకున్న ఎస్పీ. మురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబంలోని ఒకరికి కారుణ్య నియామకాల కింద హోంగార్డ్ గా ఉద్యోగం ఇప్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ .అనకాపల్లి జిల్లా నందు హోంగార్డ్స్ గా పని చేస్తూ ఇటీవల కాలంలో చనిపోయిన హోంగార్డ్స్ హెచ్.జి 628, చక్రాంతి రవికుమార్ వారి కూతురు రోహిణి , హెచ్.జి 178, వంతల భీషు వారి భార్య లక్ష్మి కి ఎస్పీ మురళీకృష్ణ కారుణ్య నియమాలు క్రింద వారి కుటుంబసభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇచ్చారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి ఉద్యోగ ఉత్తర్వుల పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ విధులకు సంబంధించి పోలీసు ఉద్యోగం యొక్క విలువలను నేటి సమాజంలో నడుచుకోవలసిన తీరును వారికీ వివరించారు.కుటుంబ ఆధారం కోసమో లేదా జీతం తెచ్చిపెట్టే ఒక ఉద్యోగం కోసమే కాక ప్రజలకు సేవ చేస్తున్నామనే భావంతో విధులు నిర్వహించాలని వారికి సూచించారు.ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరు అవుతారో అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగాలని వారిని కోరారు.సమాజంలో పోలీసు విభాగానికి ఉన్న విలువలను కాపాడుతూ, తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించాలని వారికి హితవు పలికారు.జిల్లా ఎస్పీ ఇచ్చిన సలహాపై వారు స్పందిస్తూ విధి నిర్వహణలో రాజీపడమని, సమాజంలో పోలీస్ యొక్క విలువలను ఇనుమడింప చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, డీఎస్పీలు పి.నాగేశ్వరరావు, మళ్ల మహేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, వెంకట్రావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల బకాయిలు తక్షణమే చెల్లించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి బోనంగిలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు చెరువు వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఆరు వారాలుగా వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు .ఇంత తీవ్రమైన ఎండలు కాస్తున్న అధికారులు మజ్జిగ, మంచినీరు ఏర్పాటు చేయలేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు తగ్గించి పేద ప్రజలకు పొట్ట కొట్టే విధంగా చర్యలు చేపడుతుంది ఇటువంటి విధానానికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉపాధి కూలీల అంతా ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగా వేసవి అలవేన్సు 30%, తట్ట,పార, గుణపం కి డబ్బులు, ట్రావెలింగ్ ,స్లిప్పులు, ప్రతివారం డబ్బులు, కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన వేతనం ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ మహాలక్ష్మి, కె అప్పల నరసింహ, జి లక్ష్మి, ఎం భారతి, కే కొండమ్మ, పి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.


వరాహావతారంలో జగన్నాథ స్వామి

# సిసి డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలో గల గొలగాం గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న యల్లారమ్మ ఎస్సీ కాలనీ 12 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న సిసి మెయిన్ డ్రైన్ నిర్మాణం పనులకు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్థానిక శాసనసభ్యుడు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ నిధులు తో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలగాం గ్రామ సర్పంచ్ సలపురెడ్డి నాగ నరసింగరావు , శంకరం గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, గొలగాం వార్డు సభ్యులు గుబ్బల నూకాలతల్లి , ఎస్సీ కాలనీ గ్రామపెద్దలు, పంచాయతీ కార్యదర్శి కె కనకబాబు , ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివకుమార్, గ్రామ వాలంటీర్స్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే ముద్రగడ లేఖలు



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజాక్షేత్రంలో ఉనికి కోల్పోయిన నేత ముద్రగడ పద్మనాభం అని ప్రజల్లో ఉనికి కోసమే ముద్రగడ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డా.పిల్లా శ్రీధర్ అన్నారు.పిఠాపురంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం నుండి ముద్రగడ పోటీ చేయాలని తహతహలాడుతున్నారని అదే జరిగితే సామాన్య కార్యకర్తను జనసేన తరుపున నిలబెట్టి ముద్రగడ ను ఓడిస్తామని డా.పిల్లా అన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డైరెక్షన్లో ముద్రగడ పద్మనాభం పనిచేస్తున్నాడని,ప్రజలు,జనసైనికులు, వీర మహిళలు ముద్రగడ పద్మనాభానికి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కంబాల దాసు,వెన్నపు చక్రధర్ రావు ,గరగ సత్యానందం ,పల్లేటి బాపనదొర,వంక కొండబాబు,పల్నాటి మధుబాబు, టైల్స్ బాబీ. వీరపురెడ్డి అమర్ ,గుర్రం గంగాధర్,వెంకట్రావు, కోన రాము పిల్ల శివ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలోనే అత్యంత లోతైన మరియు అత్యాధునిక నౌకాశ్రయం అయిన అదానీ గంగవరం పోర్టు ఓడరేవు ఆవరణలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరానికి 150 మందికి పైగా పోర్ట్ ఉద్యోగులు హాజరయ్యారు మరియు కార్యక్రమంలో రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరం నిర్వహించడం యొక్క లక్ష్యం రక్తదానం చేయడానికి ప్రజలను ప్రేరేపించడం మరియు పేదలకు సహాయం చేయడం. ఉద్యోగులు దయ, ప్రేమ, కరుణ & మంచితనాన్ని ప్రదర్శించారు. ప్రతి రక్తదానం 3 జీవితాలను రక్షించడంలో మాకు సహాయపడుతుంది మరియు దాని గురించి సరైన అవగాహన కల్పించడంలో చొరవ సహాయపడింది.

ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ.. ఈ రక్తదాన శిబిరం మా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మా పొరుగున ఉన్న కమ్యూనిటీలకు చెందిన నిరుపేద ప్రజల కోసం మౌలిక సదుపాయాలు, జీవనోపాధి & ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో మేము సంఘంలోని ప్రజలకు కట్టుబడి ఉన్నాము. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ & ఎంగేజ్‌మెంట్ అనేది ఒక ప్రధాన దృష్టి & ఇది స్థానిక కమ్యూనిటీ యొక్క జీవన నాణ్యతకు ఆరోగ్య సంరక్షణ & నిబద్ధతను నిర్ధారించే దిశగా ఒక అడుగు. అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ కూడా భవిష్యత్తులో నైపుణ్యం, ఆరోగ్య సంరక్షణ & మౌలిక సదుపాయాలపై ప్రజలతో సన్నిహితంగా ఉండటానికి ప్రణాళికలు వేస్తోంది. ఈ గంభీరమైన అవసరంలో మాతో చేరిన ఉద్యోగులు మరియు యాజమాన్యం అందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# అర్హత ఉండి పథకం అందని లబ్ధిదారులు ఉండకూడదు



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఇంచార్జ్ ఆర్.డి.ఓ మురళీ కృష్ణ పాల్గొన్నారు.

కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందిస్తున్న నోరు తెరచి అడగలేని వారు ఎక్కడైనా మిగిలి ఉన్న వారి ఇంటికి వేళ్లి తలుపు తట్టి పథకాలు అందజేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. అర్హత ఉండి పథకం అందక ఉన్న లబ్దిదారులను గుర్తించి వారికి పథకాలు అందించడమే ఈ పథకం లక్ష్యం అన్నారు. సుమారు 600 రకాల పౌర సేవలు గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. కుల, మత, రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందకుండా ఎవ్వరు ఉండకూడదనే ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జగన్నన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎటువంటి రుసుము తీసుకోకుండా సేవలు అందజేయడం జరుగుందన్నారు. ప్రతీ ఇంటి తలుపు తట్టి అర్హులైన లబ్దిదారులను గుర్తించి సేవలు అందజేయాలన్నారు. సిబ్బంది బృందాలుగా ఏర్పడి అర్హత కలిగిన లబ్ది దారులకు పథకాలు అందజేయాలన్నారు. జులై 1 నుండి ప్రారంభంకానుందన్నారు.

ఈ సందర్భంగా శాసన సభాపతి తమ్మినేమి సీతారామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్లు ఖచ్చితంగా మండలాన్ని విజిట్ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, ముందుగానే పక్కాగా ప్రణాళిక వేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వంద శాతం పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, ఇందులో నాణ్యతగా సర్వీస్ ఇవ్వడం అత్యంత ముఖ్యమన్నారు. నిబంధనలు పాటించి అడిగిన సర్వీసు కు ఖచ్చితంగా పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందిస్తున్న సర్వీసులు అన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లినప్పుడు చాలా ఓపికగా, సహనంతో, మర్యాదగా వారి సమస్యను విని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులకు నియమించడం జరిగిందన్నారు. ఎంపీడీవోల టీం, తహసిల్దార్ టీం, మున్సిపల్ కమిషనర్ల టీం ఏర్పాటు చేసుకోవాలన్నారు.సచివాలయాల పరిధిలో ఒక్క ఇల్లు మిస్ కాకుండా చూడాలని, వాలంటీర్లు 100 శాతం ఇంటింటికి వెళ్ళాలన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్తున్నారా లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. ప్రతి కార్యాలయంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లడం, రిజిస్ట్రేషన్లు చేయడం, ఏ రోజు కారోజు డేటా ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల్లోనూ నెట్ కనెక్టివిటీ ఉందా లేదా అనేది ఎంపీడీవోలు పరిశీలన చేయాలన్నారు.

నెల రోజులపాటు జిల్లాలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కన్ఫరెన్స్ లో మాజీ మునిసిపల్ చైర్మన్ ఎంవి.పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెంకట్ రామన్, గ్రామ వార్డ్ సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి అనురాధ తదితలు హాజరైయ్యారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎంఎస్ఎంఈల క్లైములను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సూచించారు. శుక్రవారం ఉదయం ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడినది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈల క్లైములను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో పోర్టల్కు 70 దరఖాస్తులు రాగా 33 దరఖాస్తులను

ఆమోదించామన్నారు. ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ పాలసీ 2015-20 మరియు 2020-23 క్రింద 9 క్లైయిములకు గాను రూ.58,69,702/- ప్రోత్సాహం మంజూరు చేయడమైనదన్నారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలు స్థాపించలేని ఎస్సి, ఎస్టి యూనిట్ల వారికి జి.ఓ ఎమ్ఎస్ 7 ప్రకారం భూమి కేటాయింపు చర్యలను వేగవంతం చేయాలని పరిశ్రమలు జోనల్ మేనేజర్ కు తెలిపారు.

ఆటోనగర్ లో 55 పరిశ్రమలకు మంచినీటి సరఫరా జరిగినదని, మిగిలిన 70 మందికి కూడా త్వరగా అందించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా ఆటో నగర్ లో ప్రతిరోజు గార్బేజ్ రవాణా కు సంబంధించి సమస్యను ఐలా సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ గార్బేజ్ కలెక్షన్ పనులు అవసరమైన చార్జీలతో జీవీఎంసీ నిర్వహించాలని అన్నారు . ఆటోనగర్ లో %=వాదీ% నిర్మాణానికి ఫైనాన్స్ డిపార్ట్మెంటు క్లియరెన్సు ఇవ్వటం జరిగిందని, రూ.27.10 కోట్లు మంజూరు జరిగినట్లు తెలిపారు. ఈ నెల చివరకు టెండర్ పనులు తుది దశకు చేరుకుంటాయని పేర్కొన్నారు . %వీజు+ౡ% పథకం క్రింద పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి ఋణాలు అందించి బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కోరారు.

విశాఖపట్నం ఆటోనగర్ స్మాల్ స్కేల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సి.హెచ్.గణపతి, ఏపీఐఐసీ డిప్యూటి జెడ్ఎం త్రినాధ్ ఐలా కమీషనర్ సూర్యనారాయణ,, వాస్వా ప్రెసిడెంట్ పాండు రంగ ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు , సెక్రటరీ పి వి రామ ప్రసాద్ , ఏపీ ట్రాన్స్కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , పరిశ్రమల అసోసియేషన్ సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠకులకు హెచ్చరిక

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్: 8186030813

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385




## పిఠాపురం కాలనీ సమాచారం

త్వరలో వెలువడనున్న పిఠాపురం కాలనీ సమాచారం ప్రత్యేక సంచికలో స్థానికంగా ఉన్న దుకాణదారులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హోటళ్లు, వైద్యులు, న్యాయవాదులు, ఆసుపత్రులు, పురోహితులు, దేవాలయాలు, సంగీత పాఠశాలలు తదితర వివరములు అందించబడతాయి. ఈ సమాచారం పూర్తిగా ఉచితంగా ప్రచురించబడుతుంది.

మీ సంస్థకు లేదా దుకాణానికి సంబంధించిన వివరములు నమోదు చేసుకునేందుకు వాట్సాప్ ద్వారా 7013785256 నెంబరుకు మీ వివరములు/విజిటింగ్ కార్డు పంపించండి. ఈ ప్రత్యేక సంచికలో ప్రకటనల కొరకు మరియు ప్రతీరోజు పత్రిక కొరకు సుధాకర్ సెల్ : 7981904385, తులసీరామ్ : సెల్ : 8186030813 నెంబర్లకు సంప్రదించండి.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక,
9-3-16, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం-530003
ఫోన్ : 9393949345







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.